విశాలాంధ్ర
పార్వతీపురం మన్యం
విశాలాంధ్ర
అల్లూరి సీతారామరాజు
గురువారం 30, అక్టోబర్, 2025

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటీకరించే ఆలోచన విరమించుకోవాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పాఠశాలల్లో గత 20 సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదని, అందులో భాగంగానే మున్సిపల్ పట్టణాలలో ఉన్న అన్ని ప్రాథమిక పాఠశాలలు, హైస్కూల్లలలో ప్రస్తుతం నిర్వహిస్తున్న వంట విధానాన్ని రద్దుచేసి ఒకే చోట స్మార్ట్ కిచెన్ పేరుతో పార్వతీపురం మండల పరిధిలోని నర్సిపురం వద్ద సామూహిక వంటశాల నిర్వ హించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రయత్నం చేస్తున్నారని ఈ ప్రయత్నాలను విరమించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బి.వి.రమణ, కోశాధికారి గొర్లి వెంకటరమణ, మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘం జిల్లా అధ్యక్షులు జీ.తులసి హెచ్చరించారు. మున్సిపాలిటీ పరిధిలోని సుమారు 5 వేల మంది విద్యార్థులకు ఒకే చోట వంటవండి వాహనాల ద్వారా పంపిణీ చేయాలనుకోవడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు. గత 20 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన నిర్వహకులు సేవా దృక్పథంతో ఈ పథకం నిర్వహిస్తున్నారని లక్షల రూపాయలు ముందస్తు పెట్టుబడులు పెట్టి నిర్వహిస్తుంటే వారికి నష్టం చేకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వీరందరికి కనీస వేతనాలు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా ఈ రకంగా ఉన్న ఉపాధిని కూడా తీసేయడం అత్యంత నీచమైన చర్యన్నారు. మహిళలను ఉద్ధరిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఇలా మహిళలకు ద్రోహం చేయడంలో ఆంతర్యం ఏమి టని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘం నాయకులు ధనలక్ష్మి, లక్ష్మి, అన్నపూర్ణ పాల్గొన్నారు.

అవసరం అయితే సొంత నిధులిస్తా...పేదల ఆకలి తీర్చండి

విశాలాంధ్ర - సాలూరు : మొంథా తుఫాన్ నేపధ్యంలో అవసరం అయిన పేదలకు బియ్యం నిత్యావసరాలు ఇవ్వాలని అధికారులను మంత్రి సంధ్యారాణి ఆదేశించారు.బుధవారం ఉదయం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం ను మంత్రి సంధ్యారాణి పరిశీలించారు.ఈ సందర్భంగా సాలూరు పట్టణ,మండల అధికారులతో మంత్రి సమీక్షించారు. లోతట్టు ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేసి, నదీ తీర ప్రాంతంలో ఉన్నవారి పట్ల జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు.ఆహార పదార్ధాలు ఎవరకి కావాలన్నా ఇవ్వండని సూచించారు. అవసరం అనుకుంటే సొంతనిధులిస్తానని తెలియజేశారు.పేదల ఆకలి తీర్చేందుకు అధికారులు వెనుకడుగు వేయకూడదన్నారు. పునరావాస కేంద్రాలలో ఉన్నవారికి ధైర్యం చెప్పి మంచి భోజనం అందించాలన్నారు. వైటీసీ భవనంలో ఉన్న గర్భిణీలకు వైద్యం, పౌష్టికాహారం అందించాలన్నారు. తుఫాన్ నుండి తేరుకున్నంతవరకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిందేనని చెప్పారు. పంట నష్టపోయిన రైతులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని,రైతులు ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమం లో ఆమెతో పాటు తహశీల్దారు నీలకంఠరావు, ఎంపిడిఓ గొల్లపల్లి పార్వతి, మండల ప్రత్యేక అధికారి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

కిమిడిని కలిసిన పాలకొండ జిల్లా సాధన సమితి సభ్యులు

విశాలాంధ్ర - పాలకొండ : పాలకొండను జిల్లాగా ప్రకటించాలని లేనిచో పాలకొండను శ్రీకాకుళంలో నైనా ఉంచాలి అని పాలకొండ జిల్లా సాధన సమితి సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం చీపురుపల్లి శాసనసభ్యుడు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకట్రావును రాజాంలో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ పరిపాలనా సౌలభ్యాన్ని కోరుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పాలకొండ పాత రెవిన్యూ డివిజన్ ను జిల్లా చేయాలని లేదా శ్రీకాకుళం జిల్లాలో పాలకొండను కలపాలని కోరుతూ కళా వెంకట్రావుకు వినతి పత్రాన్ని అందించారు పాలకొండ ప్రజల మనోభావాలను పరిగనలో తీసుకొని ఈ ప్రాంత ప్రజలకు మేలు జరిగే విధంగా తమ వంతుగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సహాయ సహకారాలు అందించాలని కోరారు అందుకు స్పందించిన కలావెంకట్రావు తప్పనిసరిగా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా పాలకొండ ప్రాంత ప్రజలకు మేలు జరిగే విధంగా సహాయ సహకారాలు అందిస్తానని సానుకూలంగా స్పందించారు, వినతి పత్రం ఇచ్చిన వారిలో పాలకొండ జిల్లా సాధన సమితి గౌరవ అధ్యక్షులు కనపాక చౌదరి నాయుడు సాధన సమితి అధ్యక్షులు బుడితి అప్పలనాయుడు ఉపాధ్యాయులు నెల్లి సత్యం నాయుడు సామాజిక వేత్త సబ్బ నానాజీ విశ్రాంతి మిలటరీ అధికారి వెన్నపు వెంకటరమణ పాలకొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆంధ్రజ్యోతి సత్యం నాయుడు రంకురామకృష్ణ పాలకొండ పట్టణ పెద్దలు తదితరులు ఉన్నారు.

పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ప్రత్యేక అధికారి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : తుఫాన్ ప్రభావంతో లోతట్టు ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడకూడదన్న ప్రభుత్వ ఉద్దేశంతో ముందస్తు చర్యల్లో భాగంగా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారిని ఎం సుధారాణి పరిశీలించారు. స్థానిక తాసిల్దార్ సురేష్ తో కలిసి ఆమె కేంద్రాన్ని సందర్శించారు. బాధిత ప్రజలకు అవసరమైన సరుకులు పాలు గుడ్లు కూరగాయలు బియ్యం వంటి నిత్యవసర సరుకులు అందుబాటులో ఉండాలని నిర్వాహకులకు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు. ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ఎటువంటి రోగాలు ప్రబలకుండా పారిశుధ్యం కూడా మెరుగ్గా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు వరద ఉధృతి అధికంగా ఉండే ప్రభావిత ప్రాంతాల్లో ముందేస్తుగా గుర్తించి ఆయా ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే మండలంలోని కొన్ని గ్రామాలను వరద ప్రభావిత గ్రామాలుగా గుర్తించమని అలాగే పట్టణంలోని వరహాల గడ్డ ప్రవహిస్తూ లోతట్టు ప్రాంతమైన బైపాస్ కాలనీలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ప్రజలను సురక్షితంగా సంరక్షించడానికి కృషి చేస్తున్నామన్నారు. అధికార యంత్రంతో, పోలీస్ యంత్రాంగాన్ని ప్రజలు సహకరించాలని తుఫాను తగ్గుముఖం పట్టేంతవరకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కోరారు.

విద్యార్థుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలోని వసతిగృహ, ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వైద్యాధి కారులతో జేసీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో వాతావరణంలో వచ్చే మార్పుల దృష్ట్యా విద్యార్థులపై మరింత ప్రత్యేక దృష్టి సారిం చాలన్నారు. ఏ ఒక్క విద్యార్థి అనారోగ్యానికి గురికారాదని హితవు పలికారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ, వారికి అవసరమైన మందులు ఇవ్వాలని పీహెచ్సీ వైద్యులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్య భద్రత ప్రధానంగా వైద్య సిబ్బంది పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా ఎస్. భాస్కరరావు పాల్గొన్నారు.

గిరి శిఖర ప్రాంతాల్లో పశుసంవర్ధక శాఖ అవగాహన

విశాలాంధ్ర - కురుపాం : మండలం లోని గిరి శిఖర ప్రాంతా లలో గల ఆవిరి, తొంపలపాడు, వలసభలేరు గూడా గ్రామం లో మండల పశు వైద్యులు డా శైలజ ఆధ్వర్యంలో మంథా తుఫాన్ కారణంగా సహాయ సంచాలకులు డా శ్రీ సంధ్య ప్రజలకు అప్రమత్తం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా పశువులు బయటకి విడిచి పెట్టరాదని, సూరిక్షిత ప్రాంతాలలో మాత్రమే కట్టాలని రైతులకు సూచించారు, పశువులు అనారోగ్యం గురైనయెడల మీ పరిధిలో గల సచివాలయం పశువైద్య సహాయకులకు సంప్రదించాలని తెలిపారు. బలహీనమైనశాల దగ్గర పశువులను కట్టరాదని తెలిపారు. పశువులు మరణించి నట్ల యితే సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రతీ గ్రామం లో పశువైద్య శిభిరాలు నిర్వహించి. పశువులకు వైద్యం నిర్వహించాలని పశువైద్య సహా యకులకు ఆదేశించారు. లైవ్ స్టాక్ అసిస్టెంట్ అఖిలేష్, నూకరాత్నం, పశువైద్య సహాయకులు పాల్గొన్నారు.

రైతులు నష్టాన్ని గుర్తించాలి

విశాలాంధ్ర - కురుపాం : మొంథా తుఫాన్ కారణంగా మండలంలో అధికారులు తక్షణమే నేలకొరిగిన వంటలను సమగ్ర సర్వే చేపట్టి నష్టపోయిన రైతులకు పంట నష్టం పరిహారం అందించాలని ఎంపీపీ శెట్టి పద్మావతి అన్నారు. బుధవారం పత్రిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ తుఫాను నేపథ్యంలో భారీ వర్షాలు వీచిన గాలులకు మండలంలో ఎక్కడికక్కడ అరిటి, మొక్కజొన్న, వరి తదితర పంటలు నేలకొరిగి రైతులు కన్నీరు మున్నీరవు తున్నారని కావున వెంటనే తాత్సారం చేయకుండా మండలంలో ప్రత్యేక బృందాలుగా వేసి సమగ్రంగా సర్వే చేపట్టి నష్టపోయిన రైతులు అందరికీ కూడా నష్టపరిహారం అందేలా చూడాలని సూచించినట్లు తెలిపారు.

సువర్ణముఖి నది పరివాహక ప్రాంతాల ప్రజలు నదీ స్నానాలకు వెళ్ళవద్దు

విశాలాంధ - సీతానగరం : మండలంలోని సువర్ణముఖి నది పరివాహక ప్రాంతాల ప్రజలంతా నదీ స్నానాలకు వెళ్ళవద్దని తహసిల్దార్ ప్రసన్నకుమార్, ఎంపిడిఓ వెంకటరావు ఎస్ఐ రాజేష్, డిప్యూటీ తహసిల్దార్ ఉమా మహేశ్వరరావులు పిలుపునిచ్చారు. తుపాన్ ప్రభావం వలన సువర్ణముఖి నదిలో నీటిప్రవాహము ఎక్కువగా ఉన్నందున నదికి ఇరువైపులా ఉన్న పలు గ్రామాలప్రజలు తప్పనిసరిగా సూచనలు పాటించాలన్నారు. కొత్తవలస, గెడ్డలుప్పి, తామరఖండి, చినభోగిల, పెదభోగిల, సీతానగరం, బుడ్డిపేట, లక్ష్మీపురం, చల్లంనాయుడువలస, జయంతి రాయపురము, బూర్జ, పెదంకలం, చినఅంకలం తదితర గ్రామాల ప్రజలు దీనిని హెచ్చరికగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. కార్తీక మాసము సందర్భంగాలేదా ఇతర కారణాల వలన నదీ స్నానాలు చేయవద్దని తెలిపారు. ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో పంట నష్ట పరిహారాన్ని అంచనా వేయడం జరుగుతుందని ఏవో అవినాష్ తెలిపారు. గ్రామాల్లో ఏదైనా దామేజ్ జరిగితే దానిని కూడా పరిశీలన చేస్తున్నామని వారు తెలిపారు.

తడిసిన మొక్కజొన్న, పత్తి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలి

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఇందిరా

విశాలాంధ్ర - కొమరాడ : ముంతా తుఫానుకు అకాల వర్షాలకు కూటమి ప్రభుత్వం నష్టపోయిన రైతులు అందరికీ తక్షణమే నష్టం పరిహారం చెల్లించాలి అంటూ రైతన్నలకు ఆదుకునేందుకు పత్తి మొక్క మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.ఇందిరా డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తుఫాన్ కారణంగా నష్ట పోయిన వంట పొలాలను పంటలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కురుపాం నియోజకవర్గంలో వెంటనే వరి మరియు మొక్కజొన్న పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. కురుపాం నియోజకవర్గంలో గాని మొక్కజొన్న, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో గడిచిన 15 రోజులుగా కురుస్తున్న వర్షాలుగాను ఈ రెండు తుఫానులకు గాను ఎక్కువ మంది పత్తి రైతులు మరియు వరి పండించే రైతులు మరియు మొక్క జొన్న రైతులు పరిస్థితి దారుణంగా ఉందని అన్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో వరి మరియు మొక్కజొన్న మరియు వరి మరియు మొక్కజొన్న మరియురైతులు వద్ద పత్తి కొనుగోలు చేయకపోవడంతో మధ్య దళారులు వచ్చి తమ ఇష్టం వచ్చిన రేటు కు కుమ్మక్కై కొనుగోలు చేసే పరిస్థితి ఉందని అన్నారు. ఈరోజు ఇంత జరుగుతుంటే అధికారులు ఎవరూ కూడా పర్యవేక్షణ లేకుండా దళారులను అరికట్టకుండా ? ఇదిగో కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర 100 కేజీ గాను 8 110 రూపాయలు పత్తికి. ప్రకటించిందని అలాగే మొక్కజొన్నకు 2400 రూపాయలు ప్రకటించిందని రైతులకు లాభదాయకమని పత్రిక ప్రకటన ఇచ్చిన తర్వాత చేతులు దులుపు కోవడమే తప్ప పర్యవేక్షణ లేదనీ అన్నారు . ఎవరు కొంటున్నారో తెలుసు కోరు ఈ విధంగా రైతులకి నష్టం చేసే విధంగా అధికారులు తీరు ఉందని కాబట్టి ఇప్పటికైన తుఫాన్ వల్ల నష్టపోయిన వరి మొక్కజొన్న పత్తి కురుపాం నియోజకవర్గాల్లో మొక్కజొన్న వరిపత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి వెంటనే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ ఏడాద బాగా తుఫాన్లు భారీ వర్షాల వల్ల వరి మొక్కజొన్న పత్తి కూడా బాగా తుఫాన్ కి తడిచిన నేపథ్యంలో తడి పొడి అనేతేడా లేకుండా రైతు పండించిన అన్ని రకాల మొత్తం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు . అధికారులు కూడా మధ్య దళారులు ఎవరైతే కొంటున్నారో వాళ్లపై తక్షణమే చర్యలు తీసుకొని రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవాలని లేనియెడల భవిష్యత్తులో పంటల నష్టపోయిన రైతుల అందరితో కలిసి పెద్ద ఎత్తున పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని తెలిపారు సిపిఎం పార్టీ నాయకులకు కొల్లి సాంబమూర్తి రైతులు పాల్గొన్నారు.

అభివద్ధి పనులు పక్కగా అమలయ్యేలా ప్లాన్ చేయండి

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర- దుంబ్రిగుడ : మండల కేంద్రం దుంబ్రిగుడలో అభివృద్ధి పనులు పక్కగా అమలయ్యేలా నివేదికను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ఆదేశించారు. దుంబ్రిగుడలో పర్యటించిన ఆయన తుపాను ప్రభావంతో దెబ్బతిన్న నివాస గృహాలను పరిశీలించారు. డ్రైనేజీ నిర్మాణాల్లో గృహ లబ్దిదారులతో మాట్లాడి ప్రక్రియను చేపట్టాలన్నారు. ఎకో టూరిజం ద్వారా అభివృద్ధి చెందిన చాపరాయి జలవిహారికి ఆదాయంలో పంచాయతీ 20 శాతం కేటాయించి అభివృద్ధికి సహకరించాలని ఎంపీటీసీ సభ్యురాలు గీత, సర్పంచి వెంకటరావు విన్నవించారు. చాపరాయిలో పార్కింగ్ అభివృద్ధికి ఐటీడీఏ యంత్రాంగం చూసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని తహసీల్దార్ త్రివేణికి ఆదేశించారు. మార్గ మధ్యలోని లివిటిపుట్టులో ఆ గ్రామస్థులు చేరుకుని పాఠశాల భవనాన్ని పూర్తి చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. దీంతో స్పందించిన కలెక్టర్ ఎంక్వైరీ చేయించి పూర్తి చేస్తామన్నారు.అనంతరం తుపాను ప్రభావంతో వంతార్డలో నేలమట్టమయిన పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ప్రమాదకరంగా మారి శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలతోపాటు, అంగన్వాడీ కేంద్రాల భవనాల తొలగింపుకు నెల రోజుల్లో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తుపాను నష్ట నివేదికను త్వరితగతిన అందజేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో,తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు సుబ్బారావు, టీఎన్టీయూ ప్రధాన కార్యదర్శి స్వామి, స్థానిక ఎస్సై పాపి నాయుడు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈదులపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - పాడేరు న్యూస్ : విధుల పట్ల ఆలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసు కుంటానని అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి కృష్ణమూర్తి నాయక్ అన్నారు. బుధవారం ఈదుల పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక అతనికి నిర్వహించారు. విధులకు హాజరుకాని లాబ్ టెక్నీషియన్ పై శాఖపరమైన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వ్యాధులు ప్రబలాడే అవకాశాలు ఉన్నందున ముందస్తుగా రోగులను గుర్తించి వైద్య చికిత్సలు అందించాలన్నారు. కాన్పునకు సిద్ధంగా ఉన్న గర్భిణీలను బర్త్ వెయిటింగ్ హాల్కి తక్షణమే తరలించాలని సూచించారు. గ్రామస్థాయిలో వ్యాధులు సంభవించినప్పుడు ఆశా కార్యకర్త తక్షణమే స్పందించి సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఇంటింటా సందర్శించి రోగులను సకాలంలో గుర్తించి చికిత్స అందించాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆస్పత్రిలో గదులన్నీ తనిఖీ చేశారు రోగులకు అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టు, ఎయిడ్స్, జిల్లా క్షయ అధికారి డాక్టర్ ఎం కిరణ్ కుమార్, పి. హెచ్.సి ఈదులపాలెం వైద్యాధికారి, వైద్య సిబ్బంది పాల్గున్నారు.

తుఫాన్‌తో గిరిజనుల ప్రయాణానికి అడ్డంకులు

విశాలాంధ్ర - హుకుంపేట : మండలం లోని 33 పంచాయితి 360 గ్రామ గిరిజనులు సాధరన ప్రయాణాలు చేయలను కొన్న తుఫాన్ తో 2 రోజులు ఏకదాటిగా గాలి, వనలు కురవటంతో చిడిపుట్టు వంతెన పట్టం, ఒంటిపాక, ఓల్లా,లివిటి, సూకురు, తడిగిరి వంతెనలు బిడ్జిలు వాగులు పైన వరద నీరు ఉదిర్తంగా ప్రవహించటంతో ఆప్రాంత గిరిజనులు ప్రభుత్వ ఉద్యోగులు సైతం రాకపోకలు అంతరాయలు కలిగింది. పట్టాం పంచా యితీ భూరువలస గ్రామనికి చెందిన సింగరపు అప్పారా వు మట్టిగోడ్ల పెంకిటి ఇల్లు తెల్లవారు సమాయంలోని కూలింది. కుటుంబ సభ్యులకు ఎటువంటి ప్రాణా నష్టం కలేదని గ్రామస్తులు సైతం సంతో షం వ్యక్తం చేసారు. మండల కేంద్రంలో బుర్ది పార్వతి మట్టి గోడ్ల ఇల్లు గోడలు కూలి పోయింది. ఇట్లో ఉన్న కుటుంబలకు ఎటు వంటి ప్రాణ అని లేదని చుట్టుప్రక్కల ప్రజలు తెలిపారు. అసంపూర్తి భవనలు కలిగిన కుటుంబలకు పునర వసతి కేంద్రాలకు తరలించారు. సూకురు, మాసాడ, రంగశీల, టిడివలస నీటిలో మునగాయి తూఫాన్ కారణంగా నష్టపోయిన కుటుం బాలకు ప్రభుత్వం స్పందించి నష్టపోయి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని బాధితులు విజ్ఞాప్తి చేస్తున్నారు.

తప్పిన పెను ప్రమాదం..

నేలమట్టమైన శిథిలవస్థ పాఠశాల భవనం..

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : మొంథా తుఫాన్ ప్రభావంతో తప్పిన పెను ప్రమాదం నేలమట్టమైన శిధిల అవస్థలో ఉన్న పాఠశాల భవనం. వివరాల్లోకెళితే మండలంలోని పోతంగి పంచాయితీ వంతర్ల గ్రామంలో శిధిల అవస్థలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం ఏకధాటిగా గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి మంగళ వారం అర్ధరాత్రి మొంథా తుఫాన్ బీభత్సానికి నేలమట్టమైంది. దీంతో గ్రామస్తులు భయాందోళన చెందారు. అర్ధరాత్రి కావడంతో ఘటన సమయంలో ఎవరు ఉండకపోవడం వల్ల ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

చెట్టు పడి ధ్వంసమైన నివాస గృహం

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజుల నుంచి ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని సోవ్వ పంచాయితీ సాగరి వలస గ్రామంలో వంతల గోపీనాథ్ అనే గిరిజనుడి నివాస గృహంపై జీలుగు కళ్ళు చెట్టు పడడంతో నివాస గృహం ధ్వంసం మైందని బాధితుడు తెలిపారు. మంగళవారం రాత్రి పడుకున్న సమయంలో నివాస గృహంపై చెట్టు పడిందన్నారు. దీంతో నివాసగృహంలో ఉన్న ధాన్యం, చోడి వంటి నిత్యవసర సరుకులు తడిసిపోయి నేలపాల తయ్యాయి అని చెప్పారు. ఎటువంటి ప్రాణా నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నామని బాధితుడు తెలిపారు. ఈ విషయంపై అధికారులు స్పందించి ఆర్థిక సహాయం అందించాలని బాధితులు కోరారు.

విద్యుత్ సరఫరా లేక జనరేటర్‌తో మంచినీటి సదుపాయం

విశాలాంధ్ర - జీకే వీధి : మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాడలకు రీంతాడ పంచాయతీ గ్రామంలో ఈదురు గాలులు వేయటంతో విద్యుత్ సరఫరా లేక గ్రామాలకు మంచినీటి సమస్యగా మారింది. దీంతో అధికారుల ఆదేశాల మేరకు జనరేటర్ ఏర్పాటు చేసి వాటర్ ట్యాంక్ లో మంచినీటినీ తోడించి, రింతాడ గ్రామ ప్రజలకు మంచినీటి సదుపాయం కల్పించడం జరిగిందని పంచాయతీ సెక్రెటరీ అరుణ్ కుమార్ , ఆర్ డబ్ల్యు జె ఈ కళ్యాణ్ రామ్ తెలిపారు. మండల, పంచాయతీ అధికారులకు గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఆర్డబ్ల్యూ జేఈ కళ్యాణ్ రామ్, పంచాయతీ సెక్రెటరీ అరుణ్ కుమార్, ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తుఫాను చర్యలపై అరకు పోలీస్ శాఖకు సర్వత్రా ప్రశంసలు

విశాలాంధ్ర - అరకులోయ : మొంథా తుఫాను ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన అరకులోయ సర్కిల్ పరిధిలో అతలాకుతలమైన వ్యవస్థను చక్కదిద్దడంలో అరకు సర్కిల్ పోలీస్ శాఖ తీసుకున్న సత్వర చర్యలపై సర్వత్ర ప్రశంసల జల్లులు కురుస్తున్నాయి. తుఫాను ప్రభావం పై వాతావరణ శాఖ వివిధ మాధ్యమాలలో హెచ్చరించిన దగ్గర నుండి అరకు పోలీస్ శాఖ అప్రమత్తమై తుఫాను ప్రారంభానికి ముందే ప్రజలను చైతన్య పరుస్తూ వస్తుంది. అంతేకాకుండా రెండు రోజులుగా దంచి కొట్టిన వర్షాలకు వాగులు, గడ్డలు పొంగి ప్రవహించడం, అరకు ఘాట్ రోడ్ అతలాకుతలం అవ్వడం,అనేక చోట్ల చెట్లు కూలిపోవడం, రవాణాకు అంతరాయం ఏర్పడడం వంటి విపత్కర,ఆపత్కాల పరిస్థితులపై సీఐ ఎల్ హిమగిరి,ఎస్సై జి. గోపాలరావు క్షణం తీరిక లేకుండా పోలీస్ సిబ్బందితో తుఫాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తూ పునరుద్ధరణ చర్యలు చేపడుతూ రెండు రోజులు ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చేసిన కృషికి సీఐ హిమగిరిని, ఎస్ఐ గోపాలరావును ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు. పగలు రాత్రి అనే తేడా లేకుండా తన సహచర సిబ్బందిని ఎలార్టు చేస్తూ, పొంగిన వాగుల దగ్గర గస్తికాయిస్తూ,ప్రజలు రాకపోకలు జరగకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజల ప్రాణాలను రక్షించడంలో చేసిన కృషికి అభినందనల వర్షం కురుస్తుంది. గతంలో ఎన్నడు లేని విధంగా అరకులోయ పోలీస్ శాఖ మెంథా తుఫానుకు మాత్రం కష్టపడిన తీరుకు సర్వత్ర వ్యక్తం అవుతుంది. ఇప్పటికి కూడా అలుపెరగని యోధుల్లా సిఐ,ఎస్ఐ పనిచేస్తూనే ఉన్నారు. ఎప్పటికప్పుడు తుఫాను సమాచారాన్ని రప్పించుకుంటూ, ఎక్కడ అవసరమో తెలుసుకుంటూ అక్కడికి తమ సిబ్బందితో హుటా హుటిన వెలుతు పునరుద్ధరణ చర్యలు చేపడుతూ ప్రజల ఆదరాభిమానలను చూరగొంటున్నారు. పోలీస్ శాఖకు మండల అధికారులు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించడంతో భారీ తుపాను అయినప్పటికీ ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడం, పెద్దగా ఆస్తి నష్టం వాటిల్లకపోవడం పోలీస్ శాఖ విస్తృత ప్రచారంతో ప్రజలంతా ఇళ్లకే పరిమితం కావడం వలన తుపాను ప్రభావం ముప్పు పెద్ద ప్రమాదం సంభవించేలా చేయలేదని ప్రజలు చెప్పుకుంటున్నారు.

కష్టమొచ్చిందంటే మేమే ముందుంటాం

ప్రజల మన్ననలు పొందుతున్న కొయ్యూరు పోలీసులు

విశాలాంధ్ర - కొయ్యూరు : బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ రాష్ట్రవ్యాప్తంగా బీభత్సం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు కొయ్యూరు పోలీసులు మండలంలో వర్ష ప్రభావంతో ఏ చిన్న సంఘటన జరిగిన హుటా హుటిన ఆ ప్రాంతానికి వెళ్లి ప్రజలను ఓదార్చడం, ప్రయాణికులకు హెచ్చరికలు జారీ చేస్తూ ప్రజా సేవలో మేమే ముందున్నామంటూ నిరూపిస్తున్నారు. కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో చింతవానిపాలెం రహదారిలో రోడ్డుకు అడ్డంగా చెట్టు పడి ప్రయాణికులు అటు ఇటుగా వెళ్లేందుకు వీలు లేకపోవడంతో వెను వెంటనే సమాచారం తెలుసుకున్న కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు కొయ్యూరు మంపఎస్సైలు కిషోర్ వర్మ శంకర్రావు ఆ ప్రాంతానికి వెళ్లి చెట్లను స్థానికులు సహకారంతో వాటిని తొలగించి రహదారిని పునరుద్దించారు. అదే విధంగా చింతాలమ్మ ఘాట్ రోడ్లో ప్రయాణాలు ప్రమాదపరితంగా ఉండడంతో మంగళవారం రాత్రి నుండి ఈ రహదారిలో బారికెట్లను ఏర్పాటు చేసి వాహనాలను నిలుపుదల చేశారు. అదేవిధంగా నర్సీపట్నం నుండి చింతపల్లి వెళ్లే రహదారిలో దౌనురు సమీపంలో ఉన్న తురబాడగడ్డ రోడ్డుపై నుండి ఉధృతంగా ప్రవహించడంతో పోలీసులు గస్తీ నిర్వహించి ప్రయాణికులు రాకపోకలు నిరుపేదల చేశారు. అలాగే రావణాపల్లి పంచాయతీలో రేవడి వీధికి చెందిన గిరిజన కుటుంబానికి చెందిన పూరే గుడిసె పాక్షికంగా కూలిపోవడంతో సమాచారం తెలుసుకున్న సీఐ శ్రీనివాసరావు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చంద్ర రావు తో కలిసి వెళ్లి వారిని ఓదార్చారు. ఆ కుటుంబాన్ని మరో ప్రాంతంలో నివసించే విధంగా ఏర్పాటు చేశారు అనంతరం కొయ్యూరు సీఐ మాట్లా డుతూ భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు పంట పొలాలకు వెళ్లకుండా ఉండాలని అలాగే చెట్లు వద్ద ఎత్తైన భవనాలువద్ద నిలుచును ఉండకూడదని సూచించారు. ఈ విధంగా మండలంలో తుఫాను కారణంగా ఎక్కడ ఏ సంఘటన చోటుచేసుకున్న ఆ ప్రాంతానికి పోలీసులు చేరుకొని ప్రజలందరికీ మనోధైర్యం ఇస్తున్నారు. దీంతో పోలీసు అధికారులు గిరిజన ప్రాంత ప్రజల యొక్క మన్ననలు పొందుతున్నారు.

నేలమట్టమైన పాఠశాల భవనాన్ని పరిశీలించిన ఎంఈఓ - 2

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : తుఫాన్ ప్రభావంతో మండలంలోని పోతంగి పంచాయితీ వంతర్డ గ్రామంలో ఉన్న శిధిలవస్థలో చేరిన మండల పరిషత్ పాఠశాల భవనం మంగళవారం అర్ధరాత్రి నేలమట్టం అయింది. ఈ విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి2 గెన్ను తక్షణమే గ్రామంలో సందర్శించి నేలమట్టమైన పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ పాఠశాల భవనం గత కొన్ని సంవత్సరాలు గానే శిధిలవస్థలో ఉందన్నారు. పూర్తిగా శిధిలవస్తులో ఉండడం వల్ల కురుస్తున్న వర్షాలకు నేలమట్టం అయిందని చెప్పారు. భవనం శిధిల అవస్థలో చేరినప్పుడే విద్యార్థులు విద్యానభ్యాసించేందుకు రేకులతో తాత్కాలికంగా పాఠశాల ఏర్పాటు చేశారన్నారు. నూతన పాఠశాల భవన నిర్మాణానికి పై అధికారులకు నివేదిక పంపుతున్నట్లుచెప్పారు.

మొంథా తుఫాన్ పోస్ట్ డిజాస్టర్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా యంత్రాంగం అప్రమత్తత పట్ల హర్షం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి
- సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం : మొంథాతుపాన్ పోస్ట్ డిజాస్టర్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, విధులనిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులను హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డితో కలసి మొంథా తుఫాన్ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి జిల్లాఅధికారులతో సమీక్షించారు. తుపాన్ పట్ల అప్రమత్తతలో, ముందస్తు చర్యలు తీసుకోవడంలో జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలపట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారని జిల్లాకలెక్టర్ వివరించారు. జిల్లా అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి తరపున, తన తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. సమీక్షలో ఎస్డిపిఓ, కెఆర్ఆర్సి ఎస్డిసి, ట్రైబల్ వెల్ఫేర్ ఎస్డిసి, సిపిఓ, విపత్తుల నివారణ, ఇరిగేషన్, ఏపీ ఈపీడీసీఎల్, డ్వామా పిడి, ఆర్అండ్బి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ లు, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, డిసిహెచ్ఎస్, పౌరసరఫరాలు, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మహిళా శిశు సంక్షేమ, మున్సిపాలిటీ, అన్ని మండలాల పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొని శాఖల వారీగా వివరాలను వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వలన ఎటువంటి సమస్య వచ్చిన సమన్వయంతో సాధించవచ్చని గుర్తుచేశారు. స్థానిక నాయకులు, యువతనుంచి మనకి మంచి సహకారం అందిందని, ఇది అభినందించదగ్గ విషయమని సంతోషాన్ని వ్యక్తం చేశారు. కంట్రోల్ రూమ్ నిర్వహణపై అందరికీ అవగాహన అవసరమన్నారు. కంట్రోల్ రూమ్ లో విధులు నిర్వహించిన వారికి పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని తెలిపారు. మనం ప్రస్తుతం మూడు విపత్తులనుదాటామని, ప్రస్తుతం పోస్ట్ డిజాస్టర్ ను ఎదుర్కోవడం ప్రధాన కర్తవ్యమన్నారు. అందులో ప్రధానమైనది పారిశుధ్యమని, ప్రతీవీధి శుభ్రంచేయాలన్నారు. నీటి నిల్వలను తొలగించి శుభ్రం చేయాలని, నిర్లక్ష్యం వహించకుండా ముందుకు సాగాలని తెలిపారు. ప్రతీవీధి, గ్రామం, వార్డుస్థాయి సిబ్బందితో పూర్తిస్థాయిలో శుభ్రం చేయించాలని ఆదేశించారు. అలాగే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు త్రాగునీరు శుభ్రం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. మట్టి గోడలు పాడైన, కూలిన వాటిని గుర్తించాలని, పశువులు, వ్యవసాయ నష్టాలను సంబంధిత అధికారులు జాప్యం లేకుండా అంచనాలను వేయాలన్నారు. సబ్ కలెక్టర్లు, తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు త్వరితగతిన అంచనాలను చేపట్టాలన్నారు. తహశీల్దార్లు, ఎంపీడీవోలు గ్రామాల్లో పర్యటించి నష్టాల అంచనా సిద్ధం చేయాలన్నారు.పాఠశాలలు ప్రారంభించ వచ్చని, శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలు వినియోగించ కుండా సత్వర చర్యలు చేపట్టాలన్నారు. రానున్న రోజుల్లో రిజర్వాయర్ల లైవ్ డేటా వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. పిహెచ్సి, సిహెచ్సిలకు తరలించిన గర్భిణీలు మరికొన్ని రోజులు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఏఎన్ఎమ్, ఆశా వర్కర్లు క్యాంపులు ఆపకుండా హెల్త్ క్యాంపులు నిర్వహించి, ప్రజలకు మందులు అందించి ప్రతీఒక్కరి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించడం అవసరమన్నారు.చెరువులు నిండుగా ఉన్నాయని, గండ్లు పడే అవకాశం ఉన్నందున ఇరిగేషన్, పంచాయతీరాజ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. శాఖల వారీగా పోస్ట్ డిజాస్టర్ చెక్ లిస్టు సిద్ధం చేయాలని, శాఖల వారీగా చేపట్టిన వివరాలు అందజేయాలన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు షాపులపై దాడులు నిర్వహించాలన్నారు. ఎంపిడిఓలు మీదిగువ సిబ్బంది విధుల్లో ఉన్నవారి డేటా అందజేయాలన్నారు. డిజాస్టర్ నిర్వహణలో నిర్లక్ష్యం వచ్చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధులకు హాజరుకానివారి పేర్లు శాఖల వారీగా జాబితా అందజేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పుడే ప్రభుత్వం 115 జీఓను విడుదల చేసిందని, రిలీఫ్ కేంద్రాల్లో ఉన్న వారికి కిట్లు అందజేయడం జరుగుతుందని అన్నారు. అందుకు సంబంధించిన జాబితా అందజేయాలని తెలిపారు.ఈసమీక్షా సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్.భాస్కర రావు, సిపిఓ ఎస్.ఎస్.ఆర్.పట్నాయక్, ఐసిడిఎస్ పి.డి టి.కనకదుర్గ, డ్వామా పిడి కె.రామచంద్రరావు, కలెక్టరేట్ ఏఓ కె.చిన్నారావు తదితరులు ఉన్నారు.

గిరిశిఖర గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైద్యరంగంలో నూతనంగా ప్రవేశపెట్టిన పీపీపీ విధానం మంచిది కాదని, దీనివల్ల ప్రభుత్వ వైద్యం ప్రజలకు గగనం అవుతుందని మాజీ ఎమ్మెల్యే జోగారావు అన్నారు. మండలంలోని బుధురూ వాడ పంచాయతీ, బొడ్డవలస గిరిజన గ్రామంలో కోటి సంతకాల సేకరణ బుధవారం జరిగింది. గ్రామ ప్రజలు అందరూ కూడా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎదురు వచ్చి మాజీ ఎమ్మెల్యే జోగారావుకు అపూర్వ స్వాగతం పలికార. రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా తమ పూర్తి మద్దతు తెలియజేయడమే కాకుండా గళం విప్పి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తమ నిరసనను సహితం తెలియజేయడం జరిగినది. పేదలందరికీ వైద్యం అందాలి, అలానే పేదలు మధ్యతరగతి వారు కూడా ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా విద్యను అభ్యసించాలన్న ఉద్దేశంతో నాడు వైసీపీ ప్రభుత్వంలో 17 మెడికల్ కళాశాలలో తీసుకువస్తే అందులో ఇప్పటికే ఏడు కళాశాలలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అలానే మిగతా పది కళాశాలను కూడా పూర్తి చేసే తరుణంలో ఎన్నికల వచ్చి ప్రభుత్వం మారిన ఫలితంగా వాటి నిర్మాణం ఆగిపోయిన పరిస్థితుల్లో నేడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిని ప్రైవేటుపరం చేసి వారి వర్గానికో, తమా పార్టీ వారికి అప్పనంగా కోట్ల రూపాయల ఆస్తులను అప్పజెప్పాలనే నిర్ణయాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకించడమే కాకుండా ప్రజల పక్షాన నిలిచి ప్రజలకు అన్యాయం జరగకూడదని నిర్ణయం తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమం చేపట్టి, ప్రజల వద్ద నుంచి సంతకాలు సేకరించి వచ్చే నెల నవంబర్ 25వ తేదీన రాష్ట్ర గవర్నర్ వద్దకు ఈ కోటి సంతకాలను తీసుకెళ్లి ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేసి కళాశాలలను ప్రభుత్వ ఆధీనం లోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని డిమాండ్ చేయడం జరుగుతుందని కావున మీ అందరి పూర్తి మద్దతు తెలియ జేయాల్సిందిగా కోరుతూ వారందరి వద్ద నుంచి సంతకాల సేకరణ చేయడం జరిగినది. వైయస్సార్సీపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు గిరిజనులు పార్టీ శ్రేణులు తరలివచ్చారు.

గుజ్జల గండ కాజ్ వే పరిశీలించి న అధికారులు, నాయకులు

విశాలాంధ్ర - కురుపాం : మొంథా తుఫాను భారీ వర్షాలు నేపథ్యంలో మండలం లోని గుమ్మడి గూడ పంచాయతీ గుజ్జల గండ గ్రామానికి రాకపోకలు స్థంభించి పోయిన సందర్భంగా సామాజిక మాధ్యమం ద్వారా సమాచారం తెలుసుకున్న రాష్ట్ర విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆదేశాలు మేరకు తెలుగు దేశం పార్టి నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, మండల కన్వీనర్ కెవి కొండయ్య, ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి, ఈఓఆర్డీ రమేష్ బాబు బుధవారం ఉదయం గుజ్జల గండ గెడ్డను క్షేత్ర స్థాయి సందర్శన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులుతో మాట్లాడుతూ సమస్య పూర్తి వివరాలు తెలుసుకున్నారు. గతంలో నిర్మించిన కాజ్ వే శిథిలం కావటం, గెడ్డ పొంగి ప్రవహిస్తే ఏర్పడిన ఇబ్బందులు తెలుసుకునీ ఎమ్మెల్యే జగదీశ్వరికి సమాచారం ఇవ్వడంతో గిరిజన సంక్షేమ ఈఈ తో ఫోన్ లో మాట్లాడుతూ శాస్వత పరిష్కారం చేసేందుకు నూతన కాజ్ వే నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఎస్ఐ.నారాయణ రావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీతానగరం ఎంపీడీఓగా సుగుణాకరరావు

విశాలాంధ్ర - సీతానగరం : సీతానగరం మండలపరిషత్ అభివృద్ధి అధికారిగా చల్ల సుగుణాకర రావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. గజపతినగరం మండల పరిషత్‌లో డిప్యూటీ ఎంపీడీఓగా పనిచేసిన సుగుణాకరరావుకు పదోన్నతి రావడంతో సీతానగరం మండలంలో చేరినట్లు చెప్పారు. గత వారం రోజులుగా మండల పరిషత్ పరిపాలన అధికారి వెంకటరావు ఇంచార్జ్ ఎంపీడీవో గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సుగుణాకరరావు మాట్లాడుతూ అందరి సమన్వయంతో సహకారంతో అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. ఆయనకు మండల పరిషత్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

లంబసింగి - నర్సీపట్నం ప్రధాన రహదారిలో వాహనాల రాకపోకలకు తాత్కాలిక అంతరాయం

విశాలాంధ్ర - చింతపల్లి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా విస్తారంగా కురుస్తున్న వర్షాలతో చింతపల్లి నుండి నర్సీపట్నం ప్రధాన రహదారికి కొండ చరియలు (బండరాళ్లు) విరిగిపడి బండరాళ్లు దొర్లి రావడం, అదే క్రమంలో వర్షాల కారణంగా తురబాడ వంతెనపై నీరు ప్రవహిస్తుండడంతో ప్రధాన రహదారి లో వాహనాల రాకపోకలకు తాత్కాలికంగా అంతరాయం ఏర్పడింది. లంబసింగి కొండ రహదారిలో పెద్ద ఎత్తున కొండరాళ్ళు రహదారిపై పడడంతో పాటు తురబాడ వంతెన వద్ద ప్రమాద స్థాయిలో నీరు చేరి వంతెన పైనుండి ప్రవహిస్తున్న నేపథ్యంలో వాహనాలేవీ తిరగలేని పరిస్థితి నెలకొంది. అటు వాహనాలు అటు, ఇటు వాహనాలు ఇటు అన్న చందంగా పరిస్థితి తయారయింది. కొండవాలు నుండి దూసుకొస్తున్న జలప్రళయానికి తుర బాడ గెడ్డ వంతెన పై నాలుగు నుండి ఐదు అడుగులు ఎత్తు నీరు ప్రవహిస్తున్నట్టు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఆర్టిసి బస్సులను పూర్తిస్థాయిలో నిలిపివేశారు. ప్రైవేటు బస్సులు, ఇతర వాహనాలు కూడా తిరగలేని పరిస్థితి లంబసింగి కొండ రహదారిలో ఏర్పడింది. ఈ రహదారిలో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరిగేవి. తుఫాను ప్రభావంతో ఏర్పడిన ఈ విపత్కర పరిణామంతో బుధవారం పూర్తిస్థాయిలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులే గాక వారపు సంతలకు వెళ్లే నర్సీపట్నం వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదే క్రమంలో పలుచోట్ల రహదారిపై చెట్లు విరిగిపడ్డాయి.

రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర - పాలకొండ : మోంతా తుఫాను ప్రభావంతో నీట మునిగినా పంట పూర్తిగా పాడైపోయిందని ఈ కారణంగా ధాన్యం రంగు మారే పరిస్థితి ఉందని అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు పేర్కొన్నారు బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ అకాల తుఫాను కారణంగా వరి పంటలు పాలకొండ మండల పరిధిలో అనేక గ్రామా లలో పూర్తిగా నీటిలో మునిగిపోయాయని ధాన్యం కంకులు ఎర్ర రంగుగా మారిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు నిబంధనల పేరిట అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా మానవతా దృక్పథంతో రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు వాతావరణ మార్పుల వలన వరి సాగు చేస్తున్న రైతులు అంతా నష్టాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రకటనలు ఇస్తున్నారే తప్ప ఎక్కడ కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి అని ప్రశ్నించారు వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోయినా ఇప్పటివరకు పంటను కాపాడుకుంటూ వచ్చామని ఈ నేపథ్యంలోనే తుఫాను ప్రభావంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారు అని అన్నారు ధాన్యం దిగుబడి తగ్గే అవకాశం సైతం ఉందని అంచనా వేశారు జిల్లాలో 50 శాతం వరకు పంట ముంపుకు గురైందని అన్నారు మరో 25 రోజులు గడిస్తేనే పంట ఇంటికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు రానున్న రోజులలో వాతావరణం ఎలా ఉంటుందో అని రైతుల గుండెలలో రైలు పరిగెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు ఈ నేపథ్యంలో ఈ తుఫాను ప్రభావం గురైన రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

నలుగురు సచివాలయ ఉద్యోగులను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం : సీతానగరం మండలంలోని పెదభోగిల 1సెక్రటేరియట్ నందు మొంథాతుపాన్ డ్యూటీచేయకున్న, మంగళవారం రాత్రి ఇంటికి వెళ్లిపోయిన క్నలుగురు సచివాలయ ఉద్యోగులను జిల్లా కలెక్టర్ ఆర్ ప్రభాకర్ రెడ్డి సస్పెండ్ చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఆర్ భాస్కరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న జి.సుమతి, పశువైద్యశాఖ సహాయకరాలు జి.జానకి, మహిళా పోలీసు ఆర్. అప్పలనరసమ్మలను సస్పెండ్ చేసినట్లు ప్రకటనలో తెలిపారు. బుధవారం నిర్వహించిన జిల్లా మండల స్థాయి అధికారుల వీడియో కాన్ఫరెన్స్ లోజిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం, మండలస్థాయి అధికారులు మొంథాతుపాన్‌ను చాలా సీరియస్ గా తీసుకొని అహర్నిశలు పనిచేయడం, పర్యవేక్షణ చేస్తుండగా సచివాలయ స్థాయిలో పనిచేసేఉద్యోగులు విధి నిర్వహణలో అలసత్వంప్రకటించడం చాలాదారుణమన్నారు. ఇటువంటి పరిణామాలు పునరావృతమైతే మండల స్థాయి అధికారులను బాధ్యులుగా చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రినుంచి మండల స్థాయి వరకు అన్ని స్థాయిలలో అధికారి యంత్రాంగం గడచిన మూడు రోజులుగా కష్టపడి సమన్వయంతో పనిచేసి తుఫాను ఎదుర్కొనేందుకు అన్ని ఏర్పాట్లు చేసి విజయవంతం అయినట్లు తెలిపారు. సచివాలయ పరిధిలో ఉద్యోగులు క్రమశిక్షణ ఉల్లంఘించడం పరిశీలించి, అప్పటికప్పుడు జిలా స్థాయి అధికారితో విచారణ చేయించి సస్పెన్షన్ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. మరల రానున్న రోజుల్లో ఇటువంటి పరిణామాలు జరగకుండా దీనిని హెచ్చరికగా ఉద్యోగులు భావించాలని తెలిపారు.

ప్రారంభమైన ఆయుర్వేద వైద్యశాల

విశాలాంధ్ర - మోతుగూడెం : అల్లూరి జిల్లా, చింతూరు మండలం మోతుగూడెం లో ఆయుర్వేద హాస్పిటల్ మళ్లీ 11 సంవత్సరాల తర్వాత పునః ప్రారంభమైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోక ముందు వైద్యానికి ఎక్కువ శాతం ప్రజలు ఈ ఆయుర్వేద వైద్యశాలనే ఆశ్రయించేవారు. షుగరు, బిపి, ఒళ్ళు నొప్పులు, కీళ్ల నొప్పులు,కిడ్నీ సమస్యలు ఇలా అన్ని రకాల రుగ్మతలకు వైద్య సదుపాయం అందించేవారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత ఆయుర్వేద ఆసుపత్రి మూత పడింది. తరువాత వివిధ పత్రికలు ఈ ఆసుపత్రి యొక్క విశిష్టతను అవసరాలను తెలియజేస్తూ వార్తలను ప్రచురించగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరల ఈ ఆసుపత్రిని పది నెలల క్రితం అరకొర మందులతో ప్రారంభించారు. ప్రజలు అన్ని రుగ్మతలకు వైద్య సదుపాయం అందించాలని పంచాయతీ సెక్రెటరీ గుంపునపల్లి మోహన్‌కు పలుమార్లు విన్నవించు కోవడంతో ఆయన కృషి మేరకు ఇప్పుడు మరల మూడు లక్షల 50 వేలు రూపాయల విలువ గల ఆయుర్వేద మందులు అందుబాటులోకి తీసుకొని వచ్చి మరుగున పడిన ఆయుర్వేద వైద్యశాలను అందు బాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యులు రఫీ మాట్లాడుతూ రోగులకు అన్ని రకాల రుగ్మతలకు ఆయుర్వేద మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ఈ వైద్య సదు పాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ ఆయుర్వేద వైద్యశాల మరలా ప్రారంభించి నందుకు మోతుగూడెం మరియు చుట్టు పక్కల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఈ ఆయుర్వేద వైద్యశాలను మరలాపునః ప్రారంభించడానికి కృషిచేసిన పంచాయతీ కార్యదర్శి గుంపినపల్లి మోహన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

బాధిత రైతుల్ని ఆదుకోవాలి : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన వరి పంట రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, జరిగిన పంట నష్టాన్ని యుద్ధ ప్రాతిపదికన అంచనా వేసి, పరిహారం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే జోగారావు అన్నారు. బుధవారం మండలంలోని పుట్టూరు, పెద బొండపల్లి, లచ్చిరాజుపేట గ్రామాల్లో ఆయన పర్యటించి తుఫాన్ మూలంగా నేలకొరిగిన వరి పంట చేను పరిశీలించారు. ఈ సందర్భంగా బాధ్యత రైతులతో మాట్లాడుతూ భరోసా కల్పించారు. జరిగిన నష్టాన్ని వ్యవసాయ శాఖ రెవెన్యూ యంత్రాంగం చిత్తశుద్ధిగా అంచనా వేసి ప్రభుత్వ సహాయం సకాలంలో అందేలా చూడాలని డిమాండ్ చేశారు. మౌంధ తుఫాను మూలంగా ఆస్తి ప్రాణనష్టం జరగకపోయి నప్పటికీ, తీవ్రంగా వరి పంట నష్టం వాటిల్లిందని చేతికింద వచ్చిన పంట నష్టపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారని ఆవేదనటం చేశారు. అలాగే చాలా వరకు వరి ధాన్యాలు తుఫాను మూలంగా తడిచి ముద్దయిని ఇటువంటి ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే సకాలంలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో ఆయన వెంట ఎంపీపీ ఆ పార్టీ శ్రేణులు ఉన్నారు.

ఇరగాయి పంచాయితీలో తుఫాను బీభత్సం

కూలిన పాఠశాల.. మృత్యువాత పడిన మూగజీవులు

విశాలాంధ్ర - అరకులోయ : మండలంలోని ఇరగాయి పంచాయతీ పరిధిలో మెంథా తుఫాను ప్రభావం బీభత్సం సృష్టించింది. రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా దంచి కొడు తున్న భారీ వర్షాలకు ఇరగాయి పంచాయతీ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కూలిపోయింది. దీంతో పాఠశాల నిర్వహణకు వేరే ప్రత్యామ్నయం లేక ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు చెందుతున్నారు. పాఠశాల కూలిపోవడం తరగతులు నిర్వహించేందుకు ఇరగాయ కేంద్రంలో వేరే ప్రత్యామ్నాయం లేకపోవడంతో తమ పిల్లల విద్యా భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తాత్కాలిక పాఠశాల భవన నిర్మాణం చేపట్టి పిల్లల విద్యా కష్టాలు తీర్చాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే పంచాయతీ పరిధిలోని నంద మారుమూల గ్రామములో రెండు దుక్కిటెద్దులు,నాలుగు మేకలు మృత్యువాత పడ్డాయి. ఆర్థిక ఆసరాగా ఉన్న దుక్కిటెద్దులు మృత్యువాత పడడంతో సంబంధిత గిరిజనులు లబోదిబో మంటున్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారాన్ని అందజేయాలని గిరిజనులు విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా ఇరగాయి పంచాయతీ తో పాటు మాదల పంచాయతీలో కూడా తుపాను ప్రభావం కనిపించింది. పంచాయతీ లోని నందివలస గ్రామంలో ఓ గిరిజనుడుకు చెందిన గృహం దెబ్బతింది. నిరుపేద గిరిజనుడు కావ దంతో ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం చెల్లించాలని గ్రామానికి చెందిన ప్రజలు అధికారులను కోరుతున్నారు. ఇక అనేక పంచాయతీలలో తుఫాను ప్రభావం అపార నష్టాన్ని మిగిల్చిందని వాటి యొక్క వివరాలు ఇంకా అందవలసి ఉందని పలు సంఘాల నాయకులు చెబుతున్నారు.

పునర్విభజనలో పాలకొండకు అన్యాయం జరిగింది

విశాలాంధ్ర - సాలూరు : జిల్లాల పునర్విభజనలో పాలకొండ రెవిన్యూ డివిజన్ మూడు ముక్కలు చేయడంతో పాలకొండ వాసులకు అన్యాయం జరిగిందని, న్యాయం చేయాలంటూ పాలకొండ జిల్లా సాధన సమితి కార్యవర్గం బుధవారం సాలూరులో మంత్రి సంధ్యారాణికి వినతిపత్రం అందజేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గత ప్రభుత్వం హయాంలో పాలకొండను పార్వతీపురం మన్యం జిల్లాలో కలుపుతూ నూతనంగా జిల్లా ఏర్పాటు చేయబడిందని ఈ ప్రక్రియ లో పాలకొండకు అన్యాయం జరిగిందని బుధవారం పాలకొండ జిల్లా సాధన సమితి అధ్యక్షులు బుడితి అప్పలనాయుడు ఆధ్వర్యంలో సంఘ సభ్యులు మంత్రి సంధ్యారాణి కి వినతిపత్రం అందజేశారు. 2020 సంవత్సరం నుండి రాజకీయ పార్టీలకు అతీతంగా పాలకొండ రెవిన్యూ డివిజన్‌ని ఒక జిల్లాగా చేయాలని లేదా శ్రీకాకుళం జిల్లాలో కలపాలని కోరారు. ప్రజల సౌలభ్యాన్ని, సామాజిక బాంధవ్యాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాల విభజన చేస్తామని కూటమి ప్రభుత్వం పేర్కొంటున్న నేపథ్యంలో పాలకొండ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా పాలకొండ రెవెన్యూ డివిజన్‌ను జిల్లాగా ఏర్పాటు చేయడం లేదా గతంలో మాదిరి శ్రీకాకుళం జిల్లాలో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా సాధన సమితి సభ్యులు కోరారు. వినతి స్వీకరించిన మంత్రి సంధ్యారాణి సానుకూలంగా స్పందిస్తూ మీ విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారని సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి గౌరవ అధ్యక్షులు కనపాక చౌదరి నాయుడు, కోశాధికారి సబ్బ నానాజీ, రుంకు రామకృష్ణ, వెన్నపు వెంకటరమణ, నెల్లి సత్యం నాయుడు, యందవ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర - జీకే విధి : తుఫాను కారణంగా పెదవలస పంచాయతీ పరిధిలో పెదవలస గ్రామంలో కంకిపాటి చంద్రమ్మ పెంకిటిల్లు, రంపులు కొత్త వీధి గ్రామంలో లకే ధర్మరాజు పెంకుటిల్లు ఇంటి ఒకవైపు గోడ వర్షాలకు తడిసి గోడ కూలిందిని సమాచారం తెలుసుకుని ఆ గ్రామానికి పేద వలస విఆర్ఓ వి సత్యమణి సందర్శించారు. ఆ ఇంటిని ఆమె పరిశీలించీ, ఇంటి గోడలు కూలడంపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకోవడం జరిగిందని ఆమె అన్నారు. ఇంటి గోడలు కూలే సమయంలో ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదని ఆమె అన్నారు.రంపుల, పెదవలస రెండు పెంకిటిల్లు ను తుఫానుకు దెబ్బకు ధ్వంసం ఆయాయిన్నారు.మండల తాసిల్దార్ దృష్టికి తీసుకు వెళ్లి నివేదగా అందజేస్తామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వీరోజి త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఈదురు గాలుల ప్రభావం... వరి చేనుకు నష్టం...!



విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : తుఫాన్ ప్రభావంతో వీచిన ఈదురు గాలుల మూలంగా వరి పంట రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. మండల పరిధిలో ఎక్కడ చూసినా పొలాల్లో గల వరి పంట నేల ఒరిగి ఉంది. వరి ధాన్యం ఎన్నులు నీట మునగడంతో అది కుళ్లిపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు కన్నీరు పెడుతున్నారు. నీట మునిగిన ధాన్యం మొలకలుత్తాయని లేక రంగు మారుతాయని ఇటువంటి ధాన్యం ఎవరు కొనుగోలు చేస్తారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఈ ఏడాది ఖరీఫ్ లో విస్తారంగా ఉబాలు జరిగాయి. వ్యవసాయ శాఖ అధికారుల అంచనాల ప్రకారం మండల పరిధిలో 19 వేల ఎకరాల విస్తీర్ణంలో వరి పండిస్తున్నట్లు లెక్కలు చెబుతున్నారు. ఇందులో అధికార శాతం లోతట్టు ప్రాంతాల్లో ఉన్నాయి. ఇటీవల రాష్ట్రంలో ప్రవేశించిన మొంథా తుఫాన్ మూలంగా చెదురు ముదురు వర్షాలు కురుస్తున్నప్పటికీ, ఈదురు గాలులు మాత్రం భీకరంగా వీసాయి. గాలుల తీవ్రతకు చేతికి అందాల్సిన వరి పంట నేలకొరిగింది. ముఖ్యంగా పెద్ద బండపల్లి, పూ టురు, తాళ్లబురిడి, లచ్చిరాజుపేట, ములగ, డోకి శీల, ఎంఆర్ నగరం, సూడిగం, సంఘం వలస, గంగాపురం, ఎల్డివలస, ప్రాంతాల్లో వరి చేను సగానికి పైగా నీట మునిగి నేల వాలి ఉన్నాయి. వరద నీరు వరి పంట పొలాల మీదుగా ప్రవహిస్తుండడం వరి చేను నీట మునిగి ఉండడంతో చేతికి రావాల్సిన ధాన్యం రంగుబారి పోతుందని అలా జరిగితే కొద్ది రోజుల్లో మొలకలు వచ్చే అవకాశం ఉందని అన్నదాతలు అంటున్నారు. ఇంత జరుగుతున్నా క్రింది స్థాయి యంత్రాంగాన్ని అప్రమత్తంగా ఉండి క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా అధికారులు పదేపదే చెబుతున్న ఎక్కడా కూడా వ్యవసాయ శాఖ పంచాయతీ స్థాయి అగ్రికల్చర్ అసిస్టెంట్లు జాడ లేకపోవడం విచారకరం చేతికందాల్సిన వరి పంట తుఫాను మూలంగా నష్టపోయిన బాధిత రైతులకు ఓదార్చడం గానీ, జరిగిన నష్టాన్ని అంచనా వేయడంలో గాని సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ల ధోరణి చూసి అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జరిగిన నష్టం పరిశీలించండి అని సచివాలయాలు చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న ఏ ఒక అధికారి కూడా పొలాలకు రావడం లేదని వారు అంటున్నారు. దీనిపై మండల వ్యవసాయ శాఖ అధికారి అశోక్ వివరణ కోరగా క్షేత్రస్థాయిలో సిబ్బందిను వాస్తవాలు పరిశీలించేందుకు సిద్ధం చేశామని, వీఆర్వో తో కలిసి అగ్రికల్చర్ అసిస్టెంట్లు వీఏవోలు పొలాల్లో పర్యటిస్తారని వివరించారు .ఇప్పటికే ప్రాథమిక పరిశీలనలో భాగంగా గంగాపురం, ములగ ,ఎంఆర్ నగరం, కొత్తవలస గ్రామాల్లో జరిగిన వరి పంట నష్టాన్ని పరిశీలించి నివేదిక సిద్ధం చేశామని ,ఇందులో సుమారు 120 ఎకరాల వరి పంటకు నష్టం వాటిల్లిందని వివరించారు. ఇదిలా ఉండగా నియోజకవర్గ పరిధిలో వందలాది ఎకరాల వరి పంట తుఫాను మూలంగా నాశనమైందని బాధ్యత రైతులను ప్రభుత్వం పరిహారమిచ్చి తడిసి ముద్దయిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే జోగారావు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు.

సాంకేతిక సమస్యలు పరిష్కరించండి సారూ : యూటీఎఫ్

విశాలాంధ్ర - బెలగాం : ఉపాధ్యాయుల ముఖ ఆధారిత హాజరు ఆలస్యంగా నమోదు చేస్తున్నారని దానిపై సంజాయిషీ ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారని ఇలా సంజాయిషీ కొరకు ఉత్తర్వులు ఇచ్చి తుఫాను కారణంగా పాఠశాలకు సెలవులు ఇచ్చే సమయంలో ఈరోజే సంజాయిషి ఇవ్వాలని ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేయటం కాకుండా అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల ముఖాదారిత హాజరు నమోదుకు సాంకేతిక సమస్యలు రాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. మురళీమోహన్రావు, పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. భాస్కరరావు అధికారులకు హితవు పలికారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో చాలా పాఠశాలలు గిరిజన ప్రాంతంలో ఉన్నాయని, అదేవిధంగా చాలా గ్రామాలలో మొబైల్ నెట్వర్క్ సిగ్నల్స్ సమస్య తీవ్రంగా ఉందని, దీనిని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. కొన్ని పాఠశాలలకు వైఫై రూటర్స్ ఇచ్చారని ఇంకా చాలా పాఠశాలకు ఇవ్వాల్సి ఉందని, అదేవిధంగా రూటర్స్ లో అమర్చిన సిమ్ లకు చాలా చోట్ల తగిన సిగ్నల్స్ రావడం లేదని, చాలాసార్లు సర్వర్ల సమస్య వలన హాజరుపడేది కాదని ఇటువంటి సాంకేతిక సమస్యలను పరిష్కరించకుండా ఉపాధ్యాయులను వారి మొబైల్ తోనే హాజరు వేయాలని కోరడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో ఇతర జిల్లాల్లో ఈ విధంగా హాజరు విషయమై ఉత్తర్వులు జారీ చేయలేదని ఇక్కడ అధికారులకు ఎందుకంత ఉత్సాహమని, తక్షణమే ఆ ఉత్తర్వులను విరమించుకోవాలని అదేవిధంగా భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు రాకుండా చూడాలని కోరారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల హాజరుకు సంబంధించి సర్వర్ల సంఖ్య మరియు వాటి కెపాసిటీని పెంచాలని రాష్ట్రాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా ఉపాధ్యాయులు ఎవరైనా ఉద్దేశపూర్వకంగా పాఠశాలకు ఆలస్యంగా వెళుతున్నట్లయితే ఇన్స్పెక్టింగ్ అధికారులు వారిని గుర్తించి చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండటానికి ఆయా పాఠశాలలకు అందుబాటులో ఉండే నెట్వర్క్ సిమ్ తో వైఫై రూటర్స్ అన్ని పాఠశాలలకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

నీట మునిగిన పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర - పాలకొండ : తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన పంట పొలాలను తాసిల్దార్ రాధాకృష్ణమూర్తి బుధవారం తమ సిబ్బందితో కలసి పాలకొండ మండల పరిధి గోపాలపురం గ్రామంలో పరిశీలన చేశారు రైతులు నీట మునిగిన పంటలను చూపించారు తమ చేతికి వచ్చే పంటలు వర్షాలకు నానిపోయి పూర్తిగా పాడైందని ఆందోళన వ్యక్తం చేశారు తమను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తమ గోడును వెలగక్కేరు ప్రభుత్వం దృష్టికి నీట మునిగిన పంటలను వివరాలను నమోదు చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని తాసిల్దార్ రైతులకు సూచించారు

తాసిల్దార్ తో పాటు సర్పంచ్ జగదీష్ విఆర్ఓ బంకి రాజా రైతులు సిబ్బంది ఉన్నారు.

గిరిశిఖర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర - సాలూరు : మన్యం జిల్లాలో మూడు గిరిజన అసెంబ్లీ నియోజకవర్గాలలో గిరిశిఖర ప్రాంతం ఎక్కువని, తుఫాన్ ప్రభావంతో కొండ చరియలు విరిగిపడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. బుధవారం ఉదయం మండలంలోని లోతట్టు ప్రాంతాలకు వెళ్లి ప్రజలతో మాట్లాడారు. రెవెన్యూ, మండల పరిషత్ అధికారులతో కలిసి మామిడిపల్లి, శంబర రోడ్డు, వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు, సువర్ణముఖి నదీ పరిసరాలను పరిశీలించారు. మామిడిపల్లి గ్రామ పెద్దలతో కలిసి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, వసతి గృహాలను సువర్ణ ముఖి నది ప్రవాహాన్ని, ఆసుపత్రిలో ప్రవేశించిన నది నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా పిహెచ్సిసి వైద్యాధికారి శివకుమార్ తో మాట్లాడగా ఆసుపత్రి పరికరాలను వేరే ప్రదేశంలో పెట్టిన విషయాన్ని మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ తుఫాన్ కారణంగా ఇబ్బందులు ఎదురైనా, నష్టం వాటిల్లినా వెంటనే 1912 నెంబర్ లేదా 100, 101 లకు కూడా ఫోన్ చేసి చెప్పాలన్నారు. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇప్పటికే పాఠశాలలకు మూడు రోజులు, అంగన్వాడీ కేంద్రాలకు ఐదు రోజులు సెలవు ఇచ్చామన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ జేసీలతో మాట్లాడుతున్నామన్నారు. పర్యటనలో ఎంపీడీవో గొల్లపల్లి పార్వతి, మాజీ సర్పంచ్ బూస తౌడు తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ ఎఫెక్ట్ సహాయక చర్యలు

విశాలాంధ్ర - జి.మాడుగుల : ఏర్పడిన మొం థా తుఫాన్ తాకిడికి జి. మాడు గుల మేజర్ పంచాయితీ లో సర్పంచ్ కిముడు రాంబాబు బుధవారం సహాయక చర్యలు చేపట్టారు. మండల కేంద్రం మొదలుకొని పెద్ద ఉరుములు వరకు చెట్టు కొమ్మలు తొలిగింపు, ఉరుము సమీపంలో నెలకోరిగిన విద్యుత్ స్థంబాన్ని తక్షణమే తొలిగించారు. ఈ కార్య క్రమంలో. సెక్రెటరీ డి విజయరాజు వీఆర్వో సింహా చలం. సర్వేర్.నీల్ రాజు. కే. వి.వి.ఎస్.ప్రసాదు. సిబ్బంది పాల్గొన్నారు.

గృహ లబ్ధిదారులకు బిల్లులు వెంటనే మంజూరు చేయాలి

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల పరిధిలోగల పనసపుట్ పంచాయితీ రాజుమామడి గ్రామంలో ప్రధానమంత్రి జన్మన్ గృహల లబ్ధిదారులకు స్లాబ్ లెవెల్ బిల్లులు తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హౌసింగ్ శాఖ అధికారులు స్పందించి బిల్లులు మంజూరు చేయాలని లబ్ధిదారుడు బోర్గం పూర్ణరావు అన్నారు. బుధవారం ఈ సందర్భంగా పూర్ణ రావు మాట్లాడుతూ పనసపుట్టు పంచాయతీ రాజు మామిడి గ్రామంలో ప్రభుత్వం నాకు పీఎం జన్మన్ గృహం మంజూరు చేశారని గృహం నిర్మించుకునేందుకు మొదటి విడతగా రెండు లక్షల రూపాయలు మంజూరు చేశారని ఆయన అన్నారు. స్లాబ్ లెవెల్ గృహం పూర్తి చేసినప్పటికీ మిగిలిన 39వేల రూపాయలు ప్రభుత్వం హౌసింగ్ శాఖ అధికారులు తమ బ్యాంకు ఖాతాలో జమ చేయకపోవడంతో అప్పులు చేసి స్లాబ్ లెవెల్ వరకు గృహం కట్టుకొన్న మని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన బిల్లు మంజూరు చేస్తే గృహం పూర్తి చేసి గృహప్రవేశం చేసుకునే అవకాశం ఉందని ఆయన అన్నారు. తక్షణమే రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వం జిల్లా హౌసింగ్ శాఖ అధికారులు స్పందించి పీఎం జన్మను గృహ లబ్ధిదారులకు స్లాబ్ లెవెల్ బిల్లులు చెల్లించి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మండల పరిధిలో23పంచాయతీ పీఎం జన్మన్ గృహలబ్ధిదారులకు పూర్తిస్థాయిగా బిల్లులు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం హౌసింగ్ శాఖ అధికారులు స్పందించి బిల్లులు చెల్లించాలని పలువురు గృహ లబ్ధిదారులు కోరారు.

బాధిత (శ్రీహరి) కుటుంబానికి రూ.25,000 ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామ జిల్లా మండల కేంద్రం లోని వడ్డీ గూడెం గ్రామానికి చెందిన ముంజపు శ్రీ హరి కి ఇటీవల (డొడ్ల డైరీ) బిపి ఎక్కువగా పెరగడంతో బ్రెయిన్ లో రక్తం గడ్డ కట్టడం వలన హాస్పిటల్ లో చేరడం పాఠకులకు విధి తమే ఆపరేషన్ కి 10లక్షల వరకు ఖర్చు అవుతుంది అన్నారు.ఇది తెలుసుకున్న రాజుపేట కాలనీ కార్పెంటర్ గూటాల శంకర్రావు ఆధ్వర్యంలో కే.బాలు గ్రూప్ సభ్యులు, గూటాల సందీప్ కుమార్ గ్రూప్ సభ్యులు అందరూ కలిసి తమ వంతు సాయంగా 25000 రూపాయలు గూటాల శంకర్రావు, కార్పెంటర్ గూటాల రమేష్ చేతులు మీదుగా రాజమండ్రి హాస్పిటల్కి వెళ్లి మానవత్వంతో ఆర్థిక సహాయం ముంజపు శ్రీహరి కుటుంబానికి అందించారు. మానవతా దృక్పథంతో చేసిన సహాయానికి శ్రీహరి కుటుంబీకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎవరైనా సహృదయంతో ఆర్థిక సహాయం చేయాలనుకుంటే ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరని వారు కోరారు. 7793953305:పట్టి సతీష్ 8179926670:సందీప్ రాజు సెల్ నంబర్లకు పంపించగలరని కోరారు.

ఇబ్బందులు ఉంటే పునర్వ ఆవాస కేంద్రాలకు రండి

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : గత మూడు రోజుల నుంచి ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా సరే పునర్వ ఆవాస కేంద్రాలకు రావాలని పంచాయితీ అధికారులు, తెలుగుదేశం పార్టీ మండల శ్రేణులు మండల కేంద్రంలో ప్రతి ఇంటింటికి తిరిగి చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుపాన్ కారణంగా ఇబ్బందులు పడుతున్న వారికి మండల కేంద్రంలోని పునర్వ ఆవాస కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. వర్షాల కారణంగా ఇబ్బందులు ఉన్నవారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పునర్వ ఆవాస కేంద్రాలైన కస్తూరిబా పాఠశాల, గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల, ఏకలవ్య పాఠశాలల్లో భోజనాలతో సహా బాధితుల కొరకు ఏర్పాటు చేసాం అన్నారు. వర్షం కారణంగా ఎటువంటి ఇబ్బందులు వచ్చిన తక్షణమే ఆయా పునర్వ ఆవాస కేంద్రాల్లో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారులు, తెలుగుదేశం పార్టీ కనీస వేతనాల డైరెక్టర్ టి సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు సింహాద్రి, అల్లూరి యువజన సేవా సంఘం మండల అధ్యక్షుడు సూర్య ప్రకాష్, కార్యదర్శి నవ సూర్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలు చేసిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర - సీతానగరం : కృషి విజ్ఞాన కేంద్రం (రస్తాకుంటుబాయి) శాస్త్ర వేత్తలు బృందం డాక్టర్ ధృవా, అమృత వీణ, స్రవంతి విహారిలు మండలంలోని అంటిపేట,ఆర్ వెంకంపేట గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి ఎస్ అవినాష్ తో కలిసి సందర్శించి రైతులుకు వరి రైతులకు యాజమాన్యం చర్యలు సూచనలు చేసారు. పంట కోసి గింజ గట్టిపడే దశలో ఉంటే పొలంలో నీటిని అంతర్గత కాలువల ద్వారా తొలగించాలన్నారు. నిలిచిన లేదా పడిపోయిన పంటలో కంకిలో మొలకలు కనబడితే 5శాతం ఉప్పు ద్రావణం (50 గ్రాముల స్ఫటిక ఉప్పు/ లీటరు నీటికి) చల్లాలన్నారు. ఇది మొలకల రంగు మార్పును తగ్గిస్తుందన్నారు. సుడి దోమ నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. తుపాన్ కారణంగా వరిపంట నేలమట్టం అయినసందర్భంగా తీసుకోవలసిన చర్యలు వివరించారు. ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు. తుపాన్ కారణంగా జరిగిన పంట నష్టాలను అంచన వేస్తున్నట్లు ఏఓ తెలిపారు.

విద్యుత్ లేక అంధకారంలో అడ్డతీగల

విశాలాంధ్ర - అడ్డతీగల : స్థానిక మండల కేంద్రం వేటమామిడి జాతీయ రహదారి 516%జు% పై ఏడు కరెంటు స్తంభాలు విరిగిపడడంతో అడ్డతీగల మండల కేంద్రంతో పాటుగా పలు గ్రామా లకు విద్యుత్ సరఫరా లేక 24 గంటలుగా అంధకారంలోనే గడప వలసిన పరిస్థితి ఏర్పడింది. మొంథా తుఫాన్ కారణంగా వీచిన ఈదురు గాలు లకు భారీ చెట్లు విరిగిపడడంతో కరెంటు స్తంభాలు విరిగిపోయాయని సామాన్యత అధికారులు తెలిపారు యుద్ధ ప్రాతిపదికన విరిగిన స్తంభాల ప్లేస్ లో కొత్త స్తంభాలు అమర్చి కరెంటు సప్లై ఇవ్వడం కోసం విద్యుత్ సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నారు. మండల ప్రజలు 24 గంటలుగా నీటి కోసం చాలా ఇబ్బందులు గురవుతున్నారని వారి యొక్క అవసరం విద్యుత్ సరఫరా విడుదల చేస్తా మని సంబంధిత అధికారులు తెలుపుతున్నారు ఒకపక్క భారీగాలు వీస్తూ వర్షం పడుతున్న విద్యుత్ సిబ్బంది మాత్రం తమ పనిలో నిమగ్నమయ్యారు. మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు ఏలేరు వాగు సమీపంలో ఉన్నటువంటి గ్రామాలను పరిశీలిస్తూ ప్రజలకు తుఫాన్ పై అవగాహన కల్పిస్తూ ప్రాణ నష్టం కలక్కుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తాసిల్దార్ దొరకయ్య తెలిపారు.

అడ్డతీగల బాలికల ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

విశాలాంధ్ర - అడ్డతీగల : రంపచోడవరం డివిజన్ జిల్లా వైద్యాధికారి వారి ఆదేశాల మేరకు ఎల్లవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా. దేవి ప్రియాంక ఆధ్వర్యంలో బుధవారం అడ్డతీగల బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.అలాగే జ్వరం మరియు రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించి తగిన వైద్య సేవలు అందించారు. మొంథా తుఫాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య పరిరక్షణ చర్యలు పాటించాలని విద్యార్థులకు సూచించారు.డా. దేవి ప్రియాంక మాట్లాడుతూ, నిన్న మంగళవారం ఏకలవ్య పాఠశాలలో వైద్యశిబిరం నిర్వహించామని, అలాగే జిల్లా పరిషత్ స్కూల్ వద్ద పునరావాస కేంద్రంలో కూడా మెడికల్ క్యాంప్ నిర్వహించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ రంపచోడవరం, జిల్లా మలేరియా అధికారి హెచ్.వి. చిన్నయమ్మ, సిహెచ్ఓ వెంకట్, ఏఎన్ఎంలు విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్, 104 సిబ్బంది మరియు బాలికల ఆశ్రమ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

తుఫాన్ పునరావాస కేంద్రాలను పరిశీలించిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర - సీలేరు : తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను జిల్లా అధికారులు పరిశీలించారు. బుధవారం పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ జీకేవీధి మండలంలో పర్యటించి సవర్ల, దారకొండ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించారు. తుఫాన్ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆమె సూచించారు. పునరావాస కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతి, ఆహారం, వైద్య సదుపాయాలను ఆమె సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హెచ్.అన్నాజీరావు, ఎంపీడీవో బిహెచ్వి.రమణబాబు, డిప్యూటీ తహసిల్దార్ దుమంతి సత్యనారాయణ, స్థానిక సర్పంచులు బుజ్జిబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

మూడు కరెంట్ స్తంబాలు నేలకొరిగాయి

విశాలాంధ్ర - దేవీపట్నం : మండలంలోని ముందా తుఫాన్ ప్రభావం ఎడతెరపి లేని వర్షాలు కురుస్తున్నాయి. వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. జన జీవనం ఎక్కడిక్కడే బుధవారం స్తంభించుకు పోయాయి. బస్లు ఇతరత్ర రవాణా సౌకర్యాలు స్తంభించుకు పోయాయి. అక్కడక్కడ చెట్లు నెలకొరిగాయి. చొప్పకొండ పంచాయతీ సిహెచ్ గంగవరంలో మూడు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. గండిమీద గ్రామాల్లో విద్యుత్ సరఫరా ను అధికారులు నిలుపుదల చేయాడం తో చొప్పకొండ పెదనూతులు వి. రామన్న పాలెం పాముగండి పంచాయతీ గ్రామాల్లో విద్యుత్ సరఫరా ను అధికారులు నిలుపుదల చేశారు. ఇంకా మనకు తెలియని మరి కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంబాలు నెలకొరిగి ఉండొచ్చు అని సమాచారం. దామన్న పల్లి నుంచి రంపచోడవరం వెళ్లే రహదారి లో వెలగ పల్లి వద్ద కొర్రిగడ్డ కాలువ ముసిరిమిల్లి వద్ద కాలువ పొంగి ప్రవహిస్తున్నాయి. ఇటు పోతవరం - గోకవరం మధ్య కూడా రవాణా స్తంభించి రాకపోకలు ఆగిపోయాయి. చేతికోచ్చిన వరి పంట నేలకొరిగింది. వ్యవసాయ అధికారులు రైతులకు సూచనలు సలహాలు ఇస్తున్నారు.

భరతమాత సేవలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకర్తలు

విశాలాంధ్ర - సీలేరు : మొంథా తుఫాను కారణంగా జీకేవీధి మండలం దారకొండ పంచాయతీ తోకరాయి గ్రామస్థులను సుమారు 200 మందిని ధారకొండ ప్రభుత్వ పాఠశాలలో అధికారులు పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి సహాయక చర్యలు చేపట్టారు. దారకొండ సచివాలయంలో పోలీస్, రెవిన్యూ శాఖ వారి ఆధ్వర్యంలో అల్పాహారం అందజేశారు. ఇందులో భాగంగా చింతపల్లి ఖండ, దారకొండ శాఖ(ఆర్ ఎస్ ఎస్) రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శాఖ వారి ఆధ్వర్యంలో గణవేష్ (యూనిఫాం) ధరించి పునరావాసంలో ఉన్న గిరిజనులను పరా మర్శించి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో స్వయం సేవకులు బాధితులకు మధ్యాహ్నం భోజనాలు కూడా అందిస్తున్నారు. ఈ సహాయక సేవా కార్యక్రమంలో ధారకొండ నుంచి అధిక సంఖ్యలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సహజసిద్ధంగా ఐటీడీఏ పార్కును తీర్చిదిద్దాలి : ఐటీడీఏ పీఓ

విశాలాంధ్ర - పార్వతీపురం : తోటపల్లి ఉద్యానవనాన్ని(ఐటిడిఏ పార్క్) సహజసిద్ధంగా తీర్చిదిద్దాలని జాయింట్ కలెక్టర్, ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రకృతిసిద్ధమైన వాతావరణం మధ్య వెదురుతో చేసిన వస్తువులు, గిరిజన సంస్కృతిని ప్రతిబింభించేలా కళాకృతులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఐటీడిఏ ఆధ్వర్యంలోని తోటపల్లి ఉద్యానవనాన్ని ఇంజినీరింగ్ అధికారులతో కలిసి బుధవారం సందర్శించారు. పార్కు అభివృద్ధితో పాటు పర్యాటకులను ఆకర్షించేలా పార్కును తీర్చిదిద్దాలని పలు సూచనలు, మార్గదర్శకాలను జారీచేశారు. ఈ సందర్భంగా నీరుపారే కాలువవద్ద

పర్యాటకులను ఆకర్షించడానికి పెడల్ బోట్లను ఏర్పాటుచేసేందుకు గల అవకాశాలను పరిశీలించి, ఏర్పాటు చేసేలా ప్రయత్నించాలని ఆదేశించారు. జలవనరుల శాఖతో కలిసి ఉపాధిహామీ పథకం ద్వారా ఫామ్ పాండ్ను ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. స్లూయిస్ నుంచి వచ్చే వాటర్ను ఈ ఫామ్ పాండ్లోకి మళ్లించి, ఆ నీటిలో బోట్లు నడపడానికి ఉపయోగించుకునే అంశాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు. ?తోటపల్లి ప్రాంతాన్ని మరింత ఎక్కువ ఆకర్షణీయంగా మార్చేందుకు అవసరమైన వనరుల సదుపాయాలను గుర్తించి ఏర్పాటు చేయాలని సూచించారు. ఉద్యానవనంలో దాదాపు అన్ని చోట్లా సహజ సిద్ధమైన వాతావరణం ఉండేలా చూడాలని, ముఖ్యంగా వెదురుతో చేసిన వస్తువులు, గిరిజన సంస్కృతిని ప్రతిబింభించేలా కళాకృతులను ఏర్పాటు చేయాలని సూచించారు. ?ఈపర్యటనలో ఐటిడిఏ ఏపీఓ ఏ.మురళీధర్, జలవనరుల శాఖ డీఈఈ రఘునాథ నాయుడు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తుఫాను నేపథ్యంలో నీటి సమస్యకు తాత్కాలిక చర్యలు

విశాలాంధ్ర - చింతపల్లి : బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో విద్యుత్కు అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకూడదనే సదుద్దేశంతో స్థానిక సర్పంచ్ దురియా పుష్ప లత, ఎంపీడీవో సీతామహాలక్ష్మి, గ్రామీణ నీటి పారుదల శాఖ ఏఈ గదుతూరి స్వర్ణలత, ఎంపీటీసీ సభ్యురాలు దాసరి దారలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ముక్కలి వెంకట్రావు లతో కలిసి నీటి సరఫరాకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. జనరేటర్ సహాయంతో ట్యాంకులకు నీటిని తోడి గృహ అవసరాల నిమిత్తం ఇంటింటికీ సరఫరా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ప్రజలు అందరూ తుఫాను కారణంగా ఎక్కడ, ఎటువంటి సమస్యలు తలెత్తిన పంచాయితీ కార్యాలయానికి లేదా, మండల పరిషత్ కార్యాలయానికి ఫోన్ చేసి సమాచారం అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు.అదే క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

పలు గ్రామాల్లో అధికారులు పర్యటన

విశాలాంధ్ర - మక్కువ : మండలంలో సాలూరు నియోజక ప్రత్యేక అధికారి అయిన శ్రీ రామచంద్ర రావు గారు -ప్రాజెక్ట్ డైరెక్టర్, డ్వామా వారు, మొంథాలి తుఫాను దృష్ట్యా మక్కువ మండలంలోని మార్కొండపుట్టి మరియు చెముడు గ్రామాల్లో పర్యటించడం జరిగింది.ఈ పర్యటనలో భాగంగా పలు పంట పొలాలను కూడా సందర్శించడం జరిగింది. చెముడు గ్రామంలో కరణం తిరుపతి రావు అనే రైతు తాలూకా వరి పంట సుమారు 0.78 ఎకరాలు నేలకి ఒరగటంతో సందర్శించారు.. సదరు రైతుకి వ్యవసాయ అధికారి వారి ద్వారా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తుఫాను అనంతర చర్యలు గురించి వివరించడం జరిగింది... తర్వాత మార్కొండపుట్టి గ్రామంలో తేలు శ్రీనివాసరావు మరియు చొక్కాపు బుచ్చి నాయుడు రైతుల తాలూకా వరి మరియు ప్రత్తి పంటలను కూడా సందర్శించారు.. రైతులతో వారి పంట తాలూకా వయసు, పంట స్థాయి గురించి అడిగి తెలుసుకున్నారు.. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారి అర్జున్ రావు మండల వ్యవసాయ అధికారి సిహెచ్ భారతి, ఏపిఓ, ఏఈ పి.ఆర్ గ్రామ రైతులు పాల్గొన్నారు

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది : జీసీసీ చైర్మన్ కిడారి

విశాలాంధ్ర - హుకుంపేట : మండలంలో గల కొట్నాపల్లి పంచాయతీ మాసాడ గ్రామంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మొంథా తుఫాన్ వల్ల వర్షానికి వరదలో కొట్టుకుపోయిన పంట పొలాలను పరిశీలిం చిన పంట నష్టపోయిన రైతులతో మాట్లాడారు. చీడిపు ట్టు, అడ్డుమండ బ్రిడ్జిలపై నుండి నీరు ప్రవహిస్తూన్న బ్రిడ్జిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం మొంథా తుఫాన్ వల్ల ప్రాణ నష్టం జరగకుండా అన్ని విధాలుగా చర్య లు తీసుకుందని పంట నష్టం జరిగిన రైతులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర కూటమి ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. సంబంధిత అధికారులకు తక్షణమే నష్ట పోయిన రైతుల నివేదికను సేకరించి తక్షణమే ప్రభుత్వానికి నివేదికను ప్రభుత్వానికి పంపించా లని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, మండల అధ్యక్షులు శతక బొంజుబాబు, సర్పంచ్ బాకూరు వెంకటరమణరాజు, మాజీ జేడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండు రంగస్వామి, మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం, మాజీ సర్పంచ్ వాసుదేవరావు, మాజీ బ్యాంకు డైరెక్టర్ నూకరాజు, వార్డు మెంబెర్స్ నాగరాజు, లక్ష్మణ్, మోహన్రావు, తదితరులు పాల్గొన్నారు.

నీటి ఉధృతని పరిశీలించిన కూటమి నేతలు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మండలంలోని పుట్టూరుబి లచ్చిరాజుపేట గ్రామాల మధ్య ప్రవహిస్తున్న సాకి గెడ్డ ప్రవాహ ఉధృతిని కూటమి నేతలు పరిశీలించారు. తుఫాను మూలంగా ఈదురు గాలులతో కూడిన వర్షాలు భారీగా కురిసాయి. ఈ నేపథ్యంలో సాకిగడ్డకు ఎగువ ప్రాంతం నుంచి వరదనీరు వచ్చి చేరడంతో ఉధృతంగా ప్రవహించింది. ప్రవాహాన్ని బుధవారం కూటమి నేతలు, కొప్పల వెలప రాష్ట్ర డైరెక్టర్ గొట్టాపు వెంకట నాయుడు మాజీ సర్పంచులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందు దృష్టితో స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సాగి గడ్డలో జంగిల్ క్లియరెన్స్ తో పాటు వ్యర్ధాలు తొలగించడం ఆక్రమణలను తొలగించడము ఎగువ ప్రాంతంలో చెక్ డ్యాం నిర్మించడంతో వరద తీవ్రత తగ్గుముఖం పట్టిందని హర్షం వ్యక్తం చేశారు. పూర్వం మాదిరిగా సాకిగడ్డ ఉధృతంగా ప్రవహించి ఉంటే పుట్టూరు, లచ్చెర్లపేట గ్రామాల మధ్య వందలాది ఎకరాల పంట నీట మునిగి ఉండేదని అటువంటిదేమీ జరగకుండా ప్రశాంతంగా వరద నీరు దిగువ ప్రాంతానికి ప్రవహించిందని అలాగే వాహనదారులకు కూడా ఎక్కడ ఇబ్బందులు గురి కాలేదని అన్నారు. తుఫాన్ ప్రభావాన్ని ముందస్తుగానే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి , మంత్రివర్గం ఊహించి ముందస్తు చర్యలు తీసుకోవడం హర్షించదగ్గ విషయమనే పేర్కొన్నారు. కొంతమేర వరి పంట రైతులకు తుఫాను నష్టాన్ని మిగిల్చిందని, ప్రత్యామ్నాయ ఏర్పాటు కూడా కూటమి ప్రభుత్వం చేస్తుందని, ఏ పరిస్థితుల్లో రైతులు అధైర్య పడవద్దని అన్నారు.

ప్రమాద స్థాయిలో చెరువులు : తహశీల్దార్ సురేష్

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మండలంలో అనేక చెరువులో ప్రమాద స్థాయిలో నిండు కుండల్లా ఉండడంతో పరిస్థితి తెలుసుకొనేందుకు తాసిల్దార్ సురేష్ తన సిబ్బందితో పర్యటించారు. బుధవారం మండలంలోని ఎల్ఎన్ పురం గ్రామ శివారు చెరువును పరిశీలించారు. చెరువుని ఆనుకొని విద్యుత్ స్తంభాలు వాలి ఉండడంతో పరిస్థితిని తెలుసుకొని తక్షణమే విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రమాదం సంభవించక ముందే మేల్కొని విద్యుత్ స్తంభాలను తొలగించాలని అలాగే రోడ్డుకు ప్రక్కన ఉన్నటువంటి భారీ వృక్షాల తొలగించాలని సూచించారు. తుఫాన్ మూలంగా వరి పంట నేలకొరవడంతో ఆయా రైతుల వివరాలను నమోదు చేసుకుని, పంట నష్టం అంచనాను సిద్ధం చేయాలని సూచించారు. మండలానికి వెళ్లే అనేక రహదారులు పక్కన ఉన్నటువంటి భారీ వృక్షాల యొక్క కొమ్మలను తొలగించాలని అలాగే ప్రమాద స్థాయిలో ఉన్న చెరువులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయకట్టు రైతులతో ఎప్పటికప్పుడు సమన్వయం పరచాలని వీఆర్వోలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎక్కడ కూడా పారిశుద్ధ్య లోపం ఉండకూడదని వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి ప్రజలకు అంటు రోగాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సత్యం అన్నారు. ఆయనతోపాటు రూరల్ ఎస్సై సంతోషి, వీఆర్వోలు ఉన్నారు.

మొంథా తుఫాన్ సహాయక చర్యల్లో కెవిఎస్ఎస్.వరప్రసాద్



విశాలాంధ్ర - జి.మాడుగుల : పంచాయతీ పరిధిలో పలు గ్రామాలు సందర్శించిన అనంతరం కె .విఎస్ఎస్ వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా జి మాడుగుల మండలం కేంద్రంలో మొంథా తుఫాన్ ప్రభావం వల్ల ఎక్కడబడితే అక్కడ కరెంటు స్తంభాలు నెలకొరిగాయి. వైబి గొందూరు గ్రామంలో కరెంటు స్తంభం ఇంటి మీద పడిపోయింది. ఎటువంటి ప్రమాదం జరగలేదు. పలుచోట్ల స్తంభాలు పడిపోవడానికి సిద్ధంగా ఉన్న వాటిని గుర్తించి సంబంధిత అధికారులకు తెలియపరుస్తున్నారు. జిఎం.కొత్తూరులో వంతల రాం బాబు ఇల్లు ఎడతెరపిలేని వర్షం కారణంగా కూలిపోయింది.స్థానిక కొత్తూరు స్కూల్స్ పరిసర ప్రాంతంలో ఉన్న భారీ చెట్లు పడిపోవడానికి సిద్ధంగా ఉన్నాయని సమాచారం తెలుసుకొని తక్షణ సహాయ చర్యలు అందించడానికి స్థానిక సర్పంచ్ రాంబాబు సెక్రెటరీ డి.విజయ్ రాజు గ్రామస్తులతో కలిసి ప్రమాదం జరగబోయే సంఘట నలను గుర్తించారు. పర్యాటక ప్రాంతం కొత్తపల్లి జలపాతం వద్ద వంతల కృష్ణారావుకు చెందిన పశువులలో ఒక ఆవు మరణించింది. కొండ వాగులు పొంగి బొంజంకి వెళ్లే వంతన పూర్తిగ కొట్టుకుపోవడానికి సిద్ధంగా ఉంది. జిమాడుగుల మండల కేంద్ర పరిసర ప్రాంతాలలో ఏటువంటి ప్రమాదాలు వచ్చిన ముందస్తు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

తుఫాన్ బీభత్సం

విశాలాంధ్ర - జి.మాడుగుల : మొంథా తుఫాన్ బిభత్సనికి మండలం అతలాకుతలం. మూడు రోజులుగా కురిసిన వర్షానికి పలు చోట్ల కొండ సరియాలు విరిగి పడ్డాయి. వాగులు పొంగి ప్రవహించింది. బుధవారం ఉదయం సొలభం ఘాటీ లో కొండ సరియాలు విరిగి పడడంతో తహసీల్దార్ రాజ్ కుమార్, పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి మాణిక్యం సమిరెడ్డి హుటాహుటిన చెరుకొని తొలిగింపు చర్యలు చెపట్టారు. అలాగే పలు చోట్ల కల్వ ర్టులు, కాజ్ వెలను దెబ్బతినడంతో మాణిక్యం సందర్శించి పరిశీలించి నివేదికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఐ. హనుమంత రావు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాగులు సందర్శించిన ప్రత్యేకాధికారి

విశాలాంధ్ర - వై.రామవరం : తుపాను ప్రభావం తో మండలం లోని పరిస్థితుల పై బుధవారం మండల ప్రత్యేకాధికారి రంపచోడవరం పి హెచ్ ఓ దయానంద పర్యవేక్షణ జరిపారు.బండిగడ్డ, చామగడ్డ, పనసలపాలెం, పి.ఎర్రగొండ తదితర గ్రామాలలో వాతావరణ పరిస్థితులను తెలుసుకున్నారు.బండిగడ్డ సింగవరం గ్రామాల మధ్య ఉన్న కాకులమామిడి వాగు ఉధృతి ని పరిశీలించారు.తాటాకు గృహాలలో ఉన్న గిరిజనుల వద్దకు వెళ్ళి జాగర్తలు వివరించారు.అప్రమత్తత చర్యల పై సిబ్బందికి వలు సూచనలిచ్చారు.కార్యక్రమం లో ఎంపీడీవో బాపన్న దొర,ఎంపీపీ ఆనందరావు,పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

హెల్త్ అసిస్టెంట్లలపై సుప్రీం కోర్టు తీర్పు సంతోషకరం

విశాలాంధ్ర - పాడేరు న్యూస్ : వైద్య ఆరోగ్యశాఖలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్లను పది నెలల క్రితం తొలగించడంతో ఉద్యోగులందరూ హైకోర్టు ను ఆశ్రయించగా అనుకూలమైన తీర్పు కోర్టు ఇవ్వడం చాలా సంతోషకరమని వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శెట్టి నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్లను పది నెలల క్రితం తొలగించడంతో ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించగా విచారణ చేపట్టిన హైకోర్టు హెల్త్ అసిస్టెంట్స్ ను తిరిగి ఉద్యోగాల్లో చేర్చుకోవాలని రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగస్తుల్ని తిరిగి విధులకు చేర్చుకోకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో తొలగించబడిన హెల్త్ అసిస్టెంట్స్ అందరు కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో పది నెలల తర్వాత సుప్రీంకోర్టు హైకోర్టు ఉత్తర్వులను కొనసాగిస్తూ ఉద్యోగస్తులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తీర్పు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు.గత 20 సంవత్సరాలుగా ఇదే ఉద్యోగం చేస్తూ చాలీచాలని జీతలతో కాంటాక్ట్ వ్యవస్థలో పని చేస్తూ కుటుంబ పోషణ చేసుకుంటూ, క్షేత్రస్థాయిలో ప్రజానీకానికి సంపూర్ణమైన వైద్య ఆరోగ్య సేవలు అందిస్తూ ఎంతో శ్రమతో ఉద్యోగం చేసిన ఉద్యోగస్తులను అర్ధాంతంగా తొలగించడం వలన మానసికంగా, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని,, తొలగించడం అనే విషయం తట్టుకోలేక, కుటుంబ పోషణ ఎలా చేయాలో అర్థం కాక చాలామంది మిత్రులు చనిపోయారని వారి కుటుంబాలు ఈరోజు మగ దిక్కులేని కుటుంబాలు అయిందని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 1000 మంది ఉద్యోగస్తులు తొలగించడంతో క్షేత్రస్థాయిలో ప్రజానీకానికి వైద్య సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురయిందని, ప్రస్తుతం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మూలంగా ఉద్యోగాలు కోల్పోయిన హెల్త్ అసిస్టెంట్లకు తిరిగి ఉద్యోగాలు వచ్చిందని అలాగే క్షేత్రస్థాయిలో ప్రజానీకానికి వైద్యసేవలు అందించడానికి అవకాశం ఏర్పడిందని, గౌరవ సుప్రీంకోర్టు వారికీ ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నామన్నారు.

1591ఎకరాల్లో వరి, 161 ఎకరాల్లో ప్రత్తిపంటలకు నష్టం

విశాలాంధ్ర - పార్వతీపురం : మొంథా తుఫాన్ వలన పార్వతిపురం మన్యం జిల్లాలో 10 మండలాల్లో 1591 ఎకరాల వరి పంట, మూడు మండలాల్లో 161 ఎకరాలులో ప్రత్తి పంట, నీట మునిగినట్టు ప్రాథమికంగా అంచనా వేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి ఒకప్రకటనలో తెలిపారు.వెంటనే ఫీల్డ్ లోకి వెళ్లి పంట నష్టం అంచనాను రైతుల వారీగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ వ్యవసాయ శాఖ సిబ్బంది కి ఆదేశించారు. పంట నష్టం అంచనాలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించాలని తెలిపారు. 33 శాతం కన్నా ఎక్కువ నష్టం వాటిల్లితేనే పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. ఈ పంటలో నమోదు తప్పనిసరని తెలిపారు. సాగు దారుడుకు మాత్రమే నమోదు చేయాలన్నారు. పంట నష్టం అంచనాలు ఆన్లైన్ లో నమోదు చేసి వేగంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావిత కుటుం బాలకు నిత్యా వసర సరుకుల పంపిణీకి చర్యలు తీసు కున్నట్లు జాయింట్ కలె క్టర్ సి.య శ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు ఉచితంగా అవసరమైన నిత్యావసర వస్తువుల పంపిణీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన పంపిణీ జాబితా ప్రకారం బియ్యం 25 కిలోలు (మత్స్యకారులకు 50కిలోలు), రెడ్‌గ్రామ్ దాల్ 1 కిలో, నూనె 1 లీటర్, ఉల్లిపాయలు 1 కిలో, బంగాళ దుంపలు 1 కిలో, చక్కెర 1 కిలో అందజే స్తామన్నారు. ఈ సహాయం తుఫాన్ ప్రభావిత కుటుంబాలు, పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి మరియు జీవనోపాధి దెబ్బతిన్న మత్స్యకారులకు ఉచితంగా అందించ బడుతుందన్నారు. బియ్యం, పప్పు, ఆయిల్, వంచదార పంపిణీకి జిల్లా కలెక్టర్ల నుండి అవసరమైన వివరాలు సేకరించి వెంటనే పంపిణీ చేపట్టాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారని, జిల్లాలో పంపిణీ చేయనున్నట్లు వివరించారు.

గంగవరం పిహెచ్‌సిని అడిషనల్ డిఎంచ్ఓ పిల్లి సరిత సందర్శన



విశాలాంధ్ర - గంగవరం : గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బుధవారం నాడు గంగవరం పి హెచ్‌సికి అడిషనల్ డిఎంచ్ ఓ డాక్టర్ పిల్లి సరిత సందర్శించారు. హాస్పిటల్ లోని పేషెంట్స్ తో మాట్లాడి ఆరోగ్య సేవలు టైం కి అందుతున్నాయి లేదా అని అడిగారు. వర్షాలు ఉన్నాయి కాబట్టి అప్రమత్తం గా ఉండాలి అని పేషెంట్స్ ని సూచించారు. రక్త పరీక్షలు అన్ని టైం కి అవ్వాలి అని ల్యాబ్ వాళ్ళని ఆదేశించారు. ఫార్మసి లో అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా లేదా అని తెల్సుకున్నారు, వాక్సిన్ స్టోర్ చేసే ఐ.ఎల్.ఆర్ బ్యాక్అప్ పవర్ సప్లై ఉందా లేదా అని అడిగారు. బర్త్ వెయిటింగ్ హాల్ లో ఉన్న గర్భవతులు లని పలకరించి వారికి భోజనం సౌకర్యం ఎలా అందుతున్నాయి అని అడిగి తెలుసుకున్నారు. స్టాఫ్ అందరితో మాట్లాడి ఆన్లైన్ డేటా ఎప్పుడు అప్లోడ్ అవ్వాలి అని, గర్భవతులు నమోదు చేసుకుని, పిల్లలకు టైం కి టీకాలు వెయ్యాలి అని, ఎఫ్.ఆర్.ఎస్ రోజు వెయ్యాలి అని, ఫీల్డ్ లో స్టాఫ్ అప్రమత్తం గా ఉండాలి అని, విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ని సహించబోను అని పేరుకొన్నారు. అలాగే కోతగా నిర్మాణంలో ఉన్న బర్త్ వెయిటింగ్ హాల్ బిల్డింగ్ ని సందర్శించి అన్ని వివరాలు తెలుసుకున్నారు. అంబులెన్సు సర్వీస్ ఎన్ని ఉన్నాయి ఏమైనా వెహికల్ ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ భావన, డాక్టర్ శ్వేత, సి హెచ్ ఓ మరి, పి హెచ్ సి స్టాఫ్ పాల్గొన్నారు.

ఏఆర్ ఉమెన్ కానిస్టేబుల్ మధుబాలను అభినందించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - పార్వతీపురం : రెండవ అల్ ఇండియా పోలీస్ వెయిట్లిఫ్టింగ్ క్లస్టర్, ఆర్చిక్ యోగా విభాగంలో సీనియర్ మహిళల విభాగంలో (28 నుండి 35 సంవత్సరాల వయస్సులోపు) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము తరుపున పాల్గొని విజయం సాదించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్న పార్వతీపురం మన్యం జిల్లా ఏఆర్ ఉమెన్ కానిస్టేబుల్ వై. మధుబాలను జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి అభినందించారు. పార్వతీపురం మన్యం జిల్లా ఏఆర్ విభాగంలో మహిళా పోలీస్ గా విధులు నిర్వర్తిస్తున్న వై. మధుబాల అక్టోబర్ నెల 13నుండి 17వరకు విట్ ఇండోర్ స్టేడియం, అమరావతి లో జరిగిన రెండవఅల్ ఇండియా వెయిట్లిఫ్టింగ్ క్లస్టర్, ఆర్చిక్ యోగా విభాగం పోటీలలో సీనియర్ మహిళల విభాగంలో కాంస్య పతకాన్ని కైవససం చేసుకున్నారు. బుధవారంనాడు ఆమె జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డిని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. రెండవఅల్ ఇండియా పోలీస్ మీట్ ఆర్చిక్ యోగా క్లస్టర్ పోటిలలో విజయం సాధించి రాష్ట్రానికి, జిల్లాకి పేరు తెచ్చిన ఏఆర్ ఉమెన్ కానిస్టేబుల్ మధుబాల మున్ముందు జరగబోయే క్రీడలలో పాల్గొని విజయం సాదించి రాష్ట్ర మరియు జిల్లా పోలీస్ ఖ్యాతిని పెంచాలని జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి హితువుపలికారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఏఆర్ ఆర్ఐ లు నాయుడు, రాంబాబులు కూడా మధుబాలని అభినందించారు.

ముంపు బాధితులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలోని బలిజిపేటమండలంలో వంతరాం, నూకలవాడ గ్రామాలను జిల్లా కలెక్టర్ డా. ఎస్.ప్రభాకర రెడ్డి బుధవారం సాయంత్రం సందర్శించారు. వరద ముంపు ప్రాంతమైన వంతరాం గ్రామస్తులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముంపు బాధితులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని, సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తామని అన్నారు. కేజీబీవీ వసతి గృహాన్ని సందర్శించి రెండు రోజులు పాటు కరెంటు లేకపోవడంపై కలెక్టర్ దృష్టికి తెలియచేసారు, వెంటనే స్పందించి అక్కడ ఎలక్ట్రికల్ సిబ్బంది తో మాట్లాడి కరెంటు తెప్పించారు. ఈనేపథ్యంలో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ నుకలెక్టర్ సస్పెండ్ చేసారు. పిల్లల ఆరోగ్యం పట్ల ఆరా తీశారు. హాస్టల్ లో అందుతున్న విద్యా, భోజన వసతి సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలతో విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. తుఫాన్ లో విధులు నిర్వహించిన ప్రతి అధికారిని కలెక్టర్ అభినందనలు తెలియచేసారు అనంతరం నూకలవాడలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి, అక్కడి వసతి ఏర్పాట్లపై ఆరా తీశారు. నిర్వాసితులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. నివాసితులకు అన్నివేళలా అండగా ఉండాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. చికెన్ తో భోజనం పెట్టడంతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు బాగా చూసుకొంటున్నారని నిర్వాసితులు కలెక్టర్ కు చెప్పి అభినందనలు తెలిపారు. తుపాన్ అప్రమత్తతపై పనిచేసిన విధంగా తుపాన్ పోస్ట్ కార్యక్రమాలను నిర్వహించడంలో కూడా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, తహశీల్దార్ బాలమురళీకృష్ణ ఎంపిడిఓ శ్రీవాణి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావు,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ బాధిత ప్రాంతానికి ఉచిత మంచినీటి సరఫరా

ప్రజ మన్ననలు పొందుతున్న తెదేపా రాష్ట కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు

విశాలాంధ్ర - పాడేరు న్యూస్ : రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా పాడేరు పట్టణంలో కురిసిన భారీ వర్షానికి వివిధ ప్రాంతాలకు మంచినీటి లేక విలవిలలాడుతున్న ప్రజలను ఉచిత మంచినీటి సరఫరా చేసి ప్రజమన్నానాలు తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు పొందారు అనడంలో ఎటువంటి సందేహమే లేదు. ఈ సందర్భంగా సుబ్బారావు విలేకరులతో మాట్లాడుతూ లోచలిపుట్టు, రామాలయం వీధి, ప్రభుత్వ ఆసుపత్రి, సుంద్రు పుట్టు కాలనీ, గుడివాడ, పీఎంఆర్సి కాలనీ, గడ్డి కాలనీ, బక్కల పనుకు, సినిమా హాల్ సెంటర్ లో మొంత తుఫాన్ ప్రభావంతో మంచి నీటి లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉచిత మంచినీటి సరఫరా చేయడం జరిగిందన్నారు. రైతుల పట్ల కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని, నష్టపోయిన రైతులను అధికారులు వేగవంతంగా గుర్తించి నష్టపరిహారం అందించాలని అన్నారు. అలాగే పట్టణంలో వివిధ ప్రాంతాల్లో డ్రైనేజీలలో కూరుకుపోయిన వర్షపు నీరును శుభ్రం చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బురెడ్డి రామానాయుడు, పంచాయతీ ఈవో రమేష్, పాంగి నరసింహ, సచివాలయం సిబ్బంది రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నదీ తీర ప్రాంతాల వద్దకు ప్రజలు వెళ్లవద్దు

విశాలాంధ్ర - పాలకొండ : తుఫాను ప్రభావంతో నాగావళి నది నిండుగా ప్రవహిస్తుందని నది తీర ప్రాంత ప్రజలు నాగావళి నది ఒడ్డుకు వెళ్ళవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు బుధవారం సంకిలి బ్రిడ్జి వద్ద నాగావళి నది నీటి ప్రవాహాన్ని పరిశీలన చేశారు కార్తీక మాసం కావడంతో భక్తులు నదిలో స్నానాలు చేయవద్దని మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని యువకులు నదిలో స్నానాలు చేయవద్దని సూచించారు,నది ఉధృతి తగ్గినంతవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ ఝాన్సీ భాయ్ కోరారు ఆమెతోపాటు పోలీస్ సిబ్బంది గణపతి ప్రకృతాంబ,తదితరులు ఉన్నారు.

కోటకొండ రహదారిపై పడిన బండరాయి

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం మండలం, జి.శివడ పంచాయతీ, కోటకొండ గ్రామంలో తుపాను నేపథ్యంలో కొండ చరియలు నుండి రోడ్డు మార్గంలో పడి ఉన్న బండరాళ్లను సచివాలయం సిబ్బందిలు మరియు గ్రామస్తులు కలిసి తొలగించి ప్రయాణికులు రాక పోకలు పున రుద్ధరించారు. వీఆర్వో సుశీల, పంచాయతీ కార్యదర్శి ధనుంజయ పర్యవేక్షించారు.

తుపాన్ తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాలి : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం : తుఫాన్ తర్వాత తీసుకోవలసిన ముఖ్య జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.నీరు త్రాగేటప్పుడు కేవలం వేడిచేసిన లేదా క్లోరినేటెడ్ నీరు మాత్రమే త్రాగాలని, అధికారిక సమాచారం వచ్చేవరకు బయటకు వెళ్లవద్దని, మీరు షెల్టర్/ఆశ్రయంలో ఉంటే, అధికారులు చెప్పేవరకు తిరిగి ఇంటికి వెళ్లవద్దన్నారు. విద్యుత్ ప్రమాదాల నుండి జాగ్రత్తలు తీసుకోవాలని, విరిగిన విద్యుత్ స్తంభాలు, వదులైన లేదా తెగిన తీగలు, పదునైన వస్తువుల దగ్గరికి వెళ్లవద్దన్నారు. దెబ్బతిన్న లేదా పడిపోయిన భవనాల్లోకి ప్రవేశించ వద్దని, తుపాన్ సమయంలో నీటికి తడిసిన లేదా దెబ్బతిన్న విద్యుత్ పరికరాలను ఉపయోగించే ముందు ఎలక్ట్రీషియన్ ద్వారా తనిఖీ చేయించాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

ముందస్తు చర్యల వలనే ఎటువంటి నష్టం జరగలేదు : ఎమ్మెల్యే శిరిశదేవి

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : మొంతా తుపాను సహాయక చర్యలలో భాగంగా రంప చోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరిశదేవి రాజవొమ్మంగి మండలంలో పర్యటించారు,ముందుగా పొగుతున్న వట్టిగెడ్డ రిజర్వాయర్ ను, వట్టిగెడ్డ, ఎర్రంపాడు గ్రామాల మధ్య ఉన్న వాగును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు అనుభవం ఉన్న చంద్రబాబు లాంటి నాయకుడిని ఎన్నుకోవాలని, ఆయనకున్న అనుభవం వలన తుపాను వచ్చే రెండు రోజుల ముందు నుంచే ప్రజలను అప్రమత్తం చేస్తూ, అధికారును రాజకీయ నాయకులను సహాయక చర్యలలో భాగం చేసి ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం లేకుండాచేసారని తెలిపారు. రాజవొమ్మంగి గ్రామానికి చెందిన వెల్డింగ్ షాప్ రాజబాబు గత రెండు సంవత్సరాలు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శిరిశదేవి వారికి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి లక్ష ముప్పై ఆరువేల రూపాయల చెక్కును అంద జేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపిడిఓ యాదగిరిస్వేరావు, తెలుగు యువత అధ్యక్షుడు మతం భాస్కర్,జనసేన అధ్యక్షుడు బోదిరెడ్డి త్రిమూర్తులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు లోత లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో ఎఎన్ఎంలను నియమించాలి : ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గంగారావు

విశాలాంధ్ర - కురుపాం : గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఎఎన్ఎం లను తక్షణమే నియమించాలని, ఇప్పటివరకు మృతి చెందినటువంటి 16 మంది విద్యార్థులు కుటుంబాలకు 50 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఇంటిలో ఒకరికి ఉద్యోగ అవకాసం కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎ. గంగారావు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ చేపట్టినటువంటి జీపు యాత్ర 7వ రోజు బుధవారానికి కురుపాం చేరుకున్న నేపథ్యంలో స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ మౌలిక వసతులు పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారం సక్రమంగా భోజనాలు అందుతున్నాయి లేదని ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఒక విద్యార్థికి 50 రూపాయలు ఖర్చు చేస్తూ మూడు పూట కి కేవలం 18 రూపాయలు ఖర్చు చేస్తుందని మోడీ పుణ్యం అని ధరలు ఆకాశానికి పెరిగాయని పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ చార్జీలు కూడా పెంచాలని హాస్టల్ విద్యార్థులకు సరైన ఆహారం అందక ఎక్కువమంది రక్తహీనతతో బాధ పడుతున్నారని జైల్లో ఉన్న ఖైదీకి 80 రూపాయలు భోజనం కి కేటాయిస్తూ ఒక ఎమ్మెల్యే కి రోజుకి 2,500 కేటాయిస్తున్న ప్రభుత్వం గిరిజన విద్యార్థులు మెస్ చార్జీలకు మాత్రం 50 రూపాయలు ఇవ్వడం సమంజసం కాదని అంతేకాకుండా డిడి, ఎటిడబ్ల్యూఓ, ఎస్టిలు ప్రతి నెలలో వసతి గృహాలు సందర్శించి విద్యార్థుల యొక్క యోగక్షేమాలు తెలుసుకోవాలని కానీ ఆ దిశగా ఎక్కడ జరగడంలేదని సందర్శన చేయనటువంటి అధికారులపై ఐటిడిఏ పిఓ చర్యలు తీసుకోవాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆశ్రమ పాఠశాలలో ఏ ఎన్ ఎం లను నియమిస్తానని చేసినటువంటి మొదటి సంతకం నేటికీ 15 నెలలు అవుతున్న అమలు కాలేదని ఇప్పటికైనా ఏ ఎన్ ఎం లను నియమించి విద్యార్థులకు విద్యుత్ తో పాటు వైద్యాన్ని కూడా అందించేలా చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ తరుపున డిమాండ్ చేస్తున్నామని లేనిచో విద్యార్థులు తల్లితండ్రులను పెద్ద ఎత్తున కదిలించి విద్యార్థుల యొక్క హక్కులు సాధించేవరకు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మన్యం జిల్లా అధ్యక్షులు,కార్యదర్శి బి. అనిల్,టి.అఖిల్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మొంథా తుఫాన్ ప్రభావాన్ని అప్రమత్తతతో ఎదుర్కొందాం

ఎంపీపీ అనూష దేవి, జెడ్పీటీసీ బాలయ్య, వైసీపీ మండల అధ్యక్షుడు గణబాబు

విశాలాంధ్ర - చింతపల్లి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన మొంథా తుఫాన్ ప్రభావాన్ని అప్రమత్తతతో ఎదుర్కొందామని ఎంపీపీ కోరాబు అనూష దేవి జడ్పిటిసి పోతురాజు బాలయ్య వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి గణబాబు అన్నారు. తుఫాను నేపథ్యంలో బుధవారం వారు మండలంలోని కొత్త పాలెం,లోతుగెడ్డ పంచాయతీ లలో పర్యటించారు. ఇందులో భాగంగా ముందుగా వంగసార ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహ అధికారిని, విద్యార్థిని లతో మాట్లాడారు తుపాను కారణంగా విద్యార్థినిలను బయటకు వెళ్ళవద్దని, వర్షంలో తడవ వద్దని సూచించారు. అదే క్రమంలో వసతి గృహ అధికారినితో విద్యార్థులకు వేడి నీటిని అందించాలని, వేడి పదార్థాలను మాత్రమే పెట్టాలని సూచిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం తురుతంపాడు కాఫీ తోటలను పరిశీలించారు. కాఫీ పంట పండే దశలో తుఫాను రావడం బాధాకరమన్నారు. అనుకోకుండా సంభవించిన ఈ తుఫాను కారణంగాకాఫీ రైతులే గాక, వరి పంట వేసిన రైతులు కూడా నష్టపోయే పరిస్థితి కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో లోతుగెడ్డ పంచాయతీ చెరుకుంపాకలు గ్రామంలో వరి పంట పొలాలు పరిశీలించారు. తుఫాను కారణంగా రైతులు పడుతున్న ఇబ్బందులను, వారికి కలిగిన నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లీ, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు పసుపులేటి యోసెపు, సోషల్ మీడియా మండల అధ్యక్షులు పసుపులేటి వీరన్న పడాల్, సీనియర్ నాయకులు సత్యనారాయణ పడాల్, ఆయా గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్ర పంచాయితి కించాయిపుట్టు గ్రామపంచాయతీ పరిధిలో గల సరియాపుట్టు గ్రామంలో 200 మీటర్ల సిసి రోడ్డుకు 10 లక్షలు గుమ్మ సిరగం పుట్టు గ్రామ సమీపంలోని బరడ వెళ్లే పిఆర్ రోడ్డు లో 100 మీటర్ల సీసీ రోడ్డు కు 5 లక్షలు జడ్పీ నిధులు కేటాయించి విశాఖ ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ అరబీరు సుభద్ర బుధవారం భూమి పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ సుభద్ర మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి మండల కేంద్రం పంచాయతీ పరిధిలో గల సరియపుట్టు గుమ్మ సిరగం పుట్టు గ్రామ సమీపంలోని రోడ్లు దయానియంగ ఉందని గుర్తించి నిధులు కేటాయించామని తెలిపారు.జెడ్పీ నిధులు 10లక్షలతో 200 మీటర్లు, గుమ్మా సిర్గంపుట్టు గ్రామ సమీపంలో బరడ వెళ్లే మార్గం లో 100 మీటర్లు 5 లక్షలతో సీసీరోడ్ద పనులకు జడ్పీ చైర్ పర్సన్ జలపల్లి సుభద్ర గారు శంకుస్థాపన చేశారు. సరియపుట్టు గ్రామ ప్రజలు రాకపోకలకు సౌకర్య వర్గంగాఉంటుందని 200 మీటర్లు సీసీ రోడ్డు నిర్మాణం కొరకు నిధులు కేటాయించామన్నారు. బరడా పిఆర్ రోడ్డు నిర్మాణంలో మిగిలిపోయిన 100 మీటర్ల రోడ్డును జడ్పీ నిధులతో సిసి రోడ్డు నిర్మించి లక్ష్మీపురం, బరడ గ్రామపంచాయతీ ప్రజలు రాకపోకలకు సౌకర్యం కలుగుతుందని తెలిపారు ఈకార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ వైస్ ఎంపీపీ వైసిపి భాగ్యవతి స్థానిక సర్పంచ్ సుభాష్ చంద్ర నభిన ఎంపిటిసి నబ్బో మండల వైసీపీ అధ్యక్షుడు పద్మారెడ్డి జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ జగబంధు మండల వివిధ పంచాయతీ సర్పంచ్లు ఎంపీటీసీలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

మళ్లీ వచ్చిన గజరాజులు .. ఆందోళనలో గవరమ్మపేట వెంకటరాజపురం చింతలబెలగాం గ్రామస్తులు

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : మండలంలోని గవరమ్మపేట వెంకటరాజపురం చింతల బెలగాం పరిధిలో బుధవారం గజరాజులు ప్రత్యక్ష మయ్యాయి. గత కొన్ని నెలల విరామం తర్వాత మండలానికి మళ్లీ గజరాజులు వచ్చాయి ఈ గజరాజులు రావడంతో ఆయా గ్రామాల పరిధిలో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు ఏనుగులు తిష్ట వేయడంతో వరి అరటి చెరకు పంటలకు తీవ్ర నష్టం కలుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాగా ఇవి అరటి తోటలలో తిష్ట వేసి ఉన్నాయని గవరమ్మపేట ఎరుకలపేట వెంకటరాజపురం, చింతల బెలగాం తదితర గ్రామాలలో వరి పంటకు కొంత నష్టం వాటిల్లిందని అధికారులు చెబుతున్నారు. అసలే తుఫాను ప్రభావంతో ఏ క్షణం ఏమి జరుగుతుందో పంట నష్టం వాటిల్లుతుందేమోనన్న భయాందోళనలో ఉన్న రైతులకు ఏనుగులు వచ్చి తిష్ట వేయడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా ప్రధాన రహదారి కావడంతో పార్వతీపురం నుండి జియ్యమ్మ వలస కురుపాం గుమ్మలక్ష్మీపురం మండలాలతో పాటు ఒరిస్సా రాష్ట్రానికి వెళ్లే వాహన చోదకులు ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురి అవుతున్నారు వీటిని అతి తొందరగా పంపించే ప్రయత్నం చేయాలని ప్రజలు రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

వైద్య కళాశాలలకు ప్రభుత్వ రంగంలోనే కొనసాగాలి

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు : అల్లూరి సీతా రామరాజు జిల్లా ముంచంగిపుట్టు రాష్ట్రం లోని ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటువరం చేయొద్దని వ్యతిరేకిస్తూ వైసిపి అధినేత వైయస్ జగన్ పిలుపు మేరకు అరుపు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల వైసీపీ అధ్యక్షుడు పద్మారావు రెడ్డి ఆధ్వర్యంలో మండల వైసీపీ నాయకులు కార్యకర్తలతో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మండల పరిధిలోని కించాయిపుట్టు గ్రామపంచాయతీ లో కోటిసంతాకాల సేకరణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించమన్నారు ఈ కార్యక్రమంలో విశాఖ ఉమ్మడి జిల్లా చైర్ పర్సన్ సుభద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాజడ్పీ చైర్పర్సన్ సుభద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వంతో పోట్లాడి 17 వైద్య కళాశాలలను మంజూరు చేపించి, నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. నేటి కూటమి ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆనగ తొక్కుతూ దుష్ప్రచారం చేయటం దుర్మార్గమని ఆగ్రహించారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపి పి పి పి విధానం రద్దు చేసే విధంగా కృషి చేస్తామని ప్రజలకు అవగాహన కల్పించమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా జె సి ఎస్ కో కన్వీనర్ జగబంధు ఎంపీపీ సీతమ్మ వైస్ ఎంపీపీ భాగ్యవతి ఎంపీటీసీలు సుబ్బలక్ష్మి కమల నబ్బో గణపతి సర్పంచులు నర్సింగరావు గంగాధరం నవీన రత్న వైసిపి మండల నాయకులు జగన్నాథం సుందర్ రావు తిరుపతి రావు రాజారావు సన్యాసిరావు రాంప్రసాద్ పాపారావు నీలకంఠం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వర్చువల్ విధానంలో మాసాంతపు నేర సమీక్షా సమావేశం

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లా పోలీస్ అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్సు(వర్చువల్ విధానంలో) లో నెలవారీ నేరసమీక్షా సమావేశమును జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి బుదవారం నిర్వహించారు పెండింగ్ లో ఉన్న గ్రేవ్ మరియు నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, ప్రాపర్టీ, గంజాయి,రోడ్డుప్రమాదాల కేసులు, సైబర్/సోషల్ మీడియా కేసులు మరియు శాంతిభద్రతల పరిరక్షణ చర్యలు, నాన్ బైలబుల్ వారెంట్లు మొదలగు విషయాలపై జిల్లా పోలీస్ అధికారుల ద్వారా సమాచారాన్ని సేకరించి తగిన మెలకువలను, సలహాలు, సూచనలు చేశారు. ముఖ్యంగా ఎన్ఫోర్స్మెంట్ కేసులను స్టేషన్ల వారీగా సమీక్షించారు.గ్రేవ్ కేసులను పోలీస్ స్టేషన్ల వారిగా సమీక్షించి, పెండింగుకి గల కారణాలు అడిగి తెలుసుకొని వాటికీ తగ్గ సూచనలు, సలహాలను తెలియచేశారు.గ్రేవ్/లాంగ్ పెండింగ్ కేసులు/ఎన్ డి పి ఎస్ కేసులు త్వరితగతిన పరిష్కరించి దర్యాప్తు పూర్తిచేసి ఛార్జ్ షీట్స్ కోర్ట్ కి సమర్పించి ఎస్సీ/ సీసీ నెంబర్లు పొందాలన్నారు.పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు.ఎన్ డి పి ఎస్ కేసులలో సమగ్ర దర్యాప్తు చేసి కోర్టులో అభియోగా పత్రాలు దాఖలు చేసి ముద్దాయిలకు శిక్షలు పడేలా చేయాలన్నారు.గంజాయి కేసులలోని పరారీలో ఉన్న ముద్దాయిలను అరెస్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలి, గంజాయి వ్యాపారాలతో ఆస్తులు కూడబెట్టే వారిని గుర్తించి, వారి ఆస్తులను అటాచ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ తరహా నేరాలకు తరుచూ పాల్పడే వారిపై హిస్టరీ షీట్లు తెరిచి, వారి కదలికలపై నిఘా ఏర్పాటు చేసామన్నారు. పెండింగులోఉన్న నాన్ బెయిల్ బుల్ త్వరిత గతిన అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేసారు.మహిళా సంభదిత నేరాల మీద రివ్యూ చేసి పెండింగు లో ఉండడానికి గల కారణాలు అడిగితెలుసుకొని, వాటిని త్వరిత గతిన దర్యాప్తు పూర్తిచేసి ఛార్జ్ షీట్స్ ఫైల్ చేసి సిసి/ఎస్సి నెంబర్లు పొందాలన్నారు. మిస్సింగ్ కేసులు త్వరితగతిన దర్యాప్తు చేసి తుది నివేదికలు సమర్పించాలని ఆదేశాలిచ్చారు.కోర్టు వారితో సత్సంబంధాలు ఏర్పరుచుకొని సమన్వయంతో సిసి/ఎస్సి నెంబర్లు పొందాలన్నారు.ప్రతి కేసులో కీలక ఆధారాలను గమనించి, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో కేసును త్వరితగతిన చేదించాలని తెలిపారు.ఆస్తి సంభందిత నేరాల కేసులు సమీక్షించి త్వరితగతిన పరిష్కరించి, భాదితులకు న్యాయం చేయాలన్నారు.